ఈనాడు
కృష్ణా
గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు



గన్నవరం విమానాశ్రయంలో బుధవారం అర్జున పురస్కారాన్ని చూపుతున్న వెన్నం జ్యోతి సురేఖ

16లో

ప్రణాళిక సిద్ధం..!

- 15వేల నివాస గృహాల నిర్మాణం
- రూ.3వేల కోట్ల పెట్టుబడితో ఆర్థిక నగరం
- 22 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు

ఈనాడు, అమరావతి

ప్రాజెక్టు: జక్కంపూడి ఆర్థిక నగరం (జెట్‌సిటీ)
ఎక్కడ: విజయవాడ సమీపంలో జక్కంపూడి గ్రామంలో
విస్తీర్ణం: 265 ఎకరాలు
పెట్టుబడి: రూ.3వేల కోట్లు
పారిశ్రామిక యూనిట్లు: 1000
ఉద్యోగాల కల్పన లక్ష్యం: 22వేలు

దేశంలో తొలిసారిగా వినూత్న పద్ధతిలో ఏర్పాటు చేస్తున్న జక్కంపూడి ఆర్థిక నగరానికి బృహత్తర ప్రణాళిక సిద్ధమైంది. త్వరలో ముఖ్యమంత్రి (మిగతా 2లో)



కాంతిలేని జీవితాలు..
కాంక్షిస్తున్నాయి వెలుగులు..

ప్రతిపాదనల్లోనే పథకాలు

హాయిగా.. ఆనందంగా సాగిపోయే జీవితాలవి.. ఒక్కసారిగా ఒడుదొడుకులకు గురయ్యాయి.. ఫ్లోరైడ్ నీటిని తాగి మంచాన పడ్డాయి.. పలు జీవితాలను చిన్నాభిన్నం చేశాయి.. రోజూ కూలికెళితేనే భోజనం.. తాగునీటిలోనే మలినం.. మూడు పదుల వయసులోనే వృద్ధాప్యం.. కాలు తీసి కాలు ముందుకేయలేని జీవనం.. డయాలసిస్ చేయించుకొనేందుకు వెళుతున్న జనం.. వీరికి వైద్యసేవలందించేందుకు కుటుంబ సభ్యులు ఉన్న పొలాలు తెగనమ్ముతున్నారు. ఆస్తులు కుదవపెడుతున్నారు.. అధికారులు సురక్షిత జల పథకాలంటున్నారు. బాధితులు ఆశగా చూస్తున్నారు.

ఫ్లోరైడ్ ప్రభావిత బాధితుల ఎదురు చూపులు



మదర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు



కిడ్నీ సమస్యకు సంబంధించిన మాత్ర వేసుకుంటున్న కృష్ణ

తిరువూరు, ఎ.కొండూరు, న్యూస్‌టుడే

జిల్లాలోనే అత్యధికంగా సుగాలీలు నివసిస్తున్న ఎ.కొండూరు మండలం ఫ్లోరైడ్ బాధితులకు నిలయంగా మారింది. దాదాపు సగానికి పైగా గ్రామాల్లో ఇంటికో బాధితుడు ఉన్నారు. కాళ్లు, చేతులు వంకర్లు పోయి, నడవలేని, కూర్చోలేని దుస్థితిలో ఏళ్ల తరబడి మంచంలో మగ్గుతున్న వారు పల్లెల్లో దర్శనమిస్తుంటారు. మూత్రపిండాల సంబంధిత వ్యాధులతో బాధపడుతూ కనీసం డయాలసిస్ చేయించుకోలేని బాధితుల దైన్యానికి కొదవే లేదు. ప్రతిపాదనలకే పరిమితమైన ఫ్లోరైడ్ రహిత శుద్ధజలాల తాగునీటి పథకాలు కోసం ఎదురుచూస్తున్న ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసే దిశగా 'ఈనాడు' తనవంతు ప్రయత్నం చేస్తోంది. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో బాధితుల దుస్థితిని వెలుగులోకి తీసుకువచ్చిన వరుస కథనాలు పాలకులను సైతం కదిలించాయి. సమస్య పరిష్కారం దిశగా ఒక్కో అడుగు ముందుకు పడుతోంది. తాజాగా మదర్ ప్లాంట్‌తో పాటు ఆర్వో ప్లాంట్, రక్షితనీటి పథకాల నిర్మాణాలకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అంచనాలు రూపొందించి నివేదికను ప్రభుత్వానికి పంపించారు. ప్రస్తుతం వీటి మంజూరు ప్రక్రియ ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఎ.కొండూరు మండలం రేపూడితండాకు చెందిన వడిత్యా కృష్ణ పుష్కర కాలంగా కిడ్నీల సమస్యతో బాధ పడుతున్నారు. స్థానికంగా రెండేళ్ల వరకు (మిగతా 2వ పేజీలో)

అన్నంపెట్టే భూమిని తెగనమ్మి..



ఎ.కొండూరు మండలం తూర్పుమాధవరానికి చెందిన వి. బాబు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్నారు. వ్యవసాయ పనులు చేస్తూ చలాకీగా తిరిగే బాబు ప్రస్తుతం కొంత దూరం కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. మొదట్లో తీవ్రమైన మోకాళ్ల నొప్పులు, కిడ్నీలో నొప్పి రావడంతో మందులు వాడుతూ కొంత కాలం నెట్టుకొచ్చారు. తరువాత సమస్యల తీవ్రతరం కావడంతో విజయవాడ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు రెండు కిడ్నీలు పాడయ్యాయని డయాలసిస్ చేయించుకోవాలని చెప్పారు. దీంతో అతడు మొదట్లో ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నారు. వైద్య ఖర్చులు ఎక్కువ కావడం, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా డయాలసిస్ చేస్తున్నారని తెలుసుకొని అక్కడకు వెళ్తున్నారు. అయినా మందుల కోసం నెలకు రూ. 4 వేల నుంచి రూ. 5 వేల వరకు ఖర్చు పెట్టే స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని భార్య రమణ తెలిపారు. ఇప్పటికే వైద్యం కోసం మూడెకరాల భూమిని విక్రయించామని, ప్రస్తుతం కుటుంబం గడవడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

సొంతగూటికి ఆదరవు



- ఇందిరమ్మ లబ్ధిదారులకు అదనపు సాయం
- ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున మంజూరు

పేద వర్గాల సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం, ఎన్టీఆర్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు గృహనిర్మాణం చేపడుతున్నారు. గత ప్రభుత్వాల హయాంలో అర్ధంతరంగా నిలిచిపోయిన ఇందిరమ్మ గృహాలు నేటికీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. వాటిని కూడా పూర్తి చేయాలన్న సంకల్పంతో లబ్ధిదారులకు ఆర్థిక భారం కాకుండా ఒక్కో ఇంటికి అదనపుసాయం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

న్యూస్‌టుడే-కలెక్టరేట్

అందరికీ పక్కా ఇళ్లు ఉండాలన్న ఆలోచనతో ప్రభుత్వాలు పేద వర్గాల కోసం గృహనిర్మాణ పథకాలను అమలు చేస్తున్నాయి. వాస్తవంగా ప్రభుత్వం ఇచ్చే నిధులతో గృహనిర్మాణం పూర్తికాదు. కాస్తోకూస్తో స్తోమత ఉన్న వారు నిర్మాణాలను పూర్తి చేసుకుంటున్నా... ఏమాత్రం ఆర్థిక ఆసరాలేని వారు తమకు మంజూరైన గృహాలను మధ్యలోనే ఆపేయాల్సి వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడు విడతలుగా పేదవర్గాలకు ఇందిరమ్మ గృహాల పేరిట ఇళ్లను మంజూరు చేశారు. వాటిలో కొన్ని పూర్తవగా మరికొన్ని వివిధ దశల్లో నిలిచిపోయాయి. రాష్ట్ర విభజన నేపథ్యంలో బిల్లులు మంజూరు కావడంలో ఆలస్యం కారణంగా కొన్ని ఇళ్లు ఆగిపోయాయి. కాలం గడిచిపోయిన పరిస్థితుల్లో అప్పటి యూనిట్ విలువతో పూర్తి స్థాయిలో గృహనిర్మాణం సాధ్యం కాకపోవడం వల్ల పలువురు లబ్ధిదారులు వివిధ దశల్లో నిర్మాణపనులను నిలిపివేశారు. అంతేకాకుండా 1994 నుంచి 2004 సంవత్సరం మధ్యలో నిర్మాణాలు పూర్తయిన కొన్ని గృహాలు మరమ్మతుల కారణంగా నివాసయోగ్యం కాకుండా పోయాయి. ఈ విషయాన్ని గమనించిన ప్రభుత్వం ఎన్టీఆర్ అప్‌గ్రేడేషన్ పేరుతో గతంలో నిర్మించుకున్న గృహాల మరమ్మతుల కోసం ఒక్కో ఇంటికి గరిష్ఠంగా రూ.10 వేల చొప్పున మంజూరు చేసింది. ఇందులో భాగంగా శ్లాబ్‌ల మరమ్మతు, గోడల్లో లీకేజీలను అరికట్టడం.. ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ వంటి పనులు చేసుకునేందుకు జిల్లాలో 2,139 మందికి నిధులు మంజూరు చేశారు. నూజివీడు డివిజన్ పరిధిలో అత్యధికంగా 948 గృహాల మరమ్మతుల కోసం రూ.84.52 లక్షలు, మచిలీపట్నం డివిజన్‌లో (మిగతా 2వ పేజీలో)

కాంతిలేని జీవితాలు.. కాంక్షిస్తున్నాయి వెలుగులు..

(మొదటిపేజీ తరువాయి)

మందులు వాడినా సమస్య తగ్గుముఖం పట్ట లేదు. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో విజయవాడ వెళ్లి పరీక్షలు చేయించారు. రెండు కిడ్నీల్లో తీవ్ర స్థాయిలో సమస్య ఉందని డయాలసిస్ చేయించు కోవాలని వైద్యుడు చెప్పారు. గత పదేళ్ల నుంచి వారానికి రెండుసార్లు డయాలసిస్ చేయించు కుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్షల్లో ఖర్చు అవడంతో తమ కున్న రెండెకరాల భూమిని కూడా అమ్మాల్సి వచ్చిందని కృష్ణ తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. కుటుంబ జీవనానికి ఆదరవుగా ఉన్న భూమి కాస్తా వైద్యం కోసం విక్రయించడంతో ప్రస్తుతం కుటుంబ జీవనం కష్టంగా ఉందని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

పరిమితికి మించి ఫ్లోరైడ్

ఎ.కొండూరు చుట్టూ కొండలు, విస్తరించిన ఆభయారణ్యంతో ఎప్పుడు చూసినా పచ్చదనంతో కనువిందు చేసే ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు మాత్రం కోరలు చాచిన ఫ్లోరైడ్ కోరల్లో చిక్కుకొని బాధపడుతున్నారు. తాగునీటిలో పరి మితికి మించి ఫ్లోరైడ్ ఉన్నట్లు గుర్తించినా శుద్ధజ లాలు అందించే పథకాలు కార్యరూపం దాల్చటం లేదు. నిధులు మంజూరైన పథకాలు కార్యరూపం దాల్చకపోవటం, మరికొన్ని ప్రతిపాదనల దశల్లోనే కాగితాలకే పరిమితమవుతున్నా అధికారులు పట్ట నట్లు వ్యవహరిస్తున్నారు. తీరుతో ప్రజలు తప్పని సరి పరిస్థితుల్లో ఫ్లోరైడ్ కలిగిన నీటితోనే తమ దాహార్తి తీర్చుకుంటున్నారు.

మదర్ ప్లాంట్‌కు స్థల పరిశీలన:

ఫ్లోరైడ్ సమస్య తీవ్రతను స్వయంగా తెలుసు కున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణం స్పందించారు. రూ.6 లక్షలతో ఆర్వో ప్లాంట్ ఏర్పా టుకు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రభుత్వం సరఫరా చేసిన పరికరాలతో సమస్య తీవ్రంగా ఉన్న కృష్ణారా



ప్రజలతో మాట్లాడుతున్న గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు (దాచిన చిత్రం)

వుపాలెంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికా రులు ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కృష్ణారావు పాలెంతో పాటు శివారు ఉన్న కేశ్యా, గ్యామాతండా, దీప్లానగర్, మాన్‌సింగ్‌తండాల్లో నివసిస్తున్న ప్రజలకు శుద్ధజలాలను రెండు నెలలుగా సరఫరా చేస్తున్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం కోసం ప్రభుత్వం చిత్తూరు జిల్లా కుప్పం తరహాలో మండల కేంద్రంలో మదర్ ప్లాంట్ ఏర్పాటు చేసి వాహనాల ద్వారా గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాలని భావించింది. సర్కారు నుంచి వచ్చిన ఆదేశాలతో గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు మండల కేంద్రమైన ఎ.కొండూరులో మదర్ ఏర్పాటు చేయటా నికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. తహసీ ల్దార్ కార్యాలయం వెనుక ఖాళీ స్థలంలో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి ఇటీవల రెవెన్యూ అధికారులు స్థల పరిశీలన చేశారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని పొరుగున ఉన్న గ్రామాల ప్రజలకు నేరుగా ఇంటి వద్దకే సరఫరా చేయనున్నారు.

ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి

ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని ఇప్పటికే విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు ప్రజ లకు హామీ ఇచ్చారు. ఫ్లోరైడ్ రహిత శుద్ధజ లాలు అందించటానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు అంచనాలు రూపొందించి తమవంతు బాధ్యతను నెరవేర్చారు. చొరవ చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపైనే ఉంది. ఏళ్ల తరబడి ప్రజలను వేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి. తరచూ మంత్రులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయటంతో పాటు కార్యరూపం దాల్చటంలో వీరు కీలకపాత్ర పోషించాల్సి ఉంది.

గనుల ప్రభావిత ఆరు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు

❖ ఎ.కొండూరు ప్రాంతంలో గనులు ప్రభావితం ఉన్న ఆరు గ్రామాలను గుర్తించారు. మదర్ ప్లాంట్‌తో పాటు ఎ.కొండూరు, కంభంపాడు, వల్లం పట్ల, చీమలపాడు, కుమ్మరికుంట్ల, తూర్పుమాధవరంలో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

❖ గనులు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో రూ.6 లక్షల వ్యయంతో ఒక్కో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయటానికి అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేశారు. ఇప్పటికే కృష్ణారావుపాలెంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ ద్వారా ప్రజలకు శుద్ధజలాలు అందిస్తున్న తరహాలోనే ఈ ఆరు గ్రామాల ప్రజలకు రూ.2కే 20 లీటర్ల శుద్ధజలాలను సరఫరా చేయటానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిం చారు.

❖ చీమలపాడులో రూ. 20 లక్షలు, వల్లంపట్లలో రూ.20 లక్షలతో రెండు రక్షితనీటి పథకాల నిర్మాణానికి అంచనాలు రూపొందించి నివేదిక తయారు చేశారు.

❖ ప్రస్తుతం మదర్ ప్లాంట్, ఆరు ఆర్వో ప్లాంట్లు, రెండు రక్షిత నీటి పథకాల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే పనులు ప్రారంభించటానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు సిద్ధంగా ఉన్నారు.

❖ ప్రభుత్వం కిడ్నీ బాధితులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకొనే నెలకు రూ.2500 ఫింఛను ఇస్తామని ప్రక టించింది. ఈ పింఛను విధానం త్వరగా అమల్లోకి వస్తే బాధపడుతున్న కుంటుంబా లకు కాసింత ఊరట కలుగుతుంది.



కృష్ణారావుపాలెంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను పరిశీలిస్తున్న స్వామిదాసు, నాయకులు

సొంతగూటికి ఆదరవు

(మొదటిపేజీ తరువాయి) 538 గృహాలకు రూ.52.49 లక్షలు, విజయవాడ పరి ధిలో 464 ఇళ్లకు రూ.43.29 లక్షలు, గుడివాడ డివిజన్ పరిధిలో 369 గృహాలకు రూ.35.66 లక్షల చొప్పున మొత్తం రూ.2.15 కోట్లు విడుదల చేశారు. ఇప్పటికే చాలా వరకూ పనులు పూర్తవగా మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

అదనపు సాయం రూ.25 వేలు

జిల్లాలో 2005-06 సంవత్సరం నుంచి 2010-11 సంవత్సరం మధ్యలో మంజూరైన ఇందిరమ్మ గృహాల్లో పలు నిర్మాణాలు పూర్తి కాలేదు. ప్రభుత్వం ఇచ్చే నిధులు చాలక పలువురు వివిధ దశల్లో పనులు నిలిపివేశారు. ఓపక్క మంజూరైన ఇల్లు కట్టుకోలేక.. మరోపక్క నూతన గృహ మంజూరుకు అర్హత లేక దాదాపు 12వేల కుటుంబాల పరిస్థితి త్రిశంకుస్వర్గంలా మారింది. ఇదే పరి స్థితి ఇతర జిల్లాలో కూడా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని అసంపూర్తిగా నిలిచి పోయిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా కల్పించి వారికి సొంతిల్లు చేకూర్చాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో ఇంటికి రూ.25 వేల చొప్పున అదనపు సాయం అందజేయాలని నిర్ణయిస్తూ జీవో విడు దల చేశారు. జిల్లాలో బేస్‌మెంట్, బేస్‌మెంట్ స్థాయికన్నా దిగువన నిలిచిపో యిన గృహాలు 2,262, లింటల్, రూఫ్ లెవల్‌లో ఆగిపోయిన నిర్మాణాలు 4,409 వరకూ ఉన్నట్టు గృహనిర్మాణ శాఖ అధికారులు గుర్తించారు. అదనపు సాయం రూ.25వేలు పొందేందుకు అర్హులుగా గుర్తించిన దాదాపు 7,580 మంది లబ్ధిదా రుల జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచారు. నిర్మాణ పనులు పూర్తి చేస్తే అదనపు నిధులు లబ్ధిదారుల ఖాతాకు జమకానున్నాయి.

పనులు చేపడుతున్నారు: జీఎస్ నాగేశ్వరరావు, ఈఈ గృహనిర్మాణశాఖ

అసంపూర్తిగా నిలిచిపోయిన గృహాలకు ప్రభుత్వం అదనంగా రూ.25 వేలు ఇస్తోందన్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేశాం. పలువురు పనులు ప్రారం భించారు. శ్లాబ్‌దశలో నిలిచిన వాటికి వెంటనే శ్లాబ్‌లు వేసుకుని పనిపూర్తిచేసు కుంటే బిల్లుతో పాటు రూ.25వేలు ఒకే సారి లబ్ధిదారుని ఖాతాకు జమ అవు తుంది. బేస్‌మెంట్ స్థాయి నుంచి పని ప్రారంభిస్తే బిల్లులకు అనుగుణంగా రూ. 25వేలు విడతల వారీ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను మాత్రం గృహాల మంజూరు నాటి యూనిట్ విలువ మేరకే చేస్తారు. అసంపూర్తి దశలో నిలిచిపోయిన గృహాల లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన అదనపు ఆర్థిక ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఒకటి నుంచి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 క్రీడా జట్ల ఎంపిక

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య అండర్-19 ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి, మూడు తేదీల్లో పలు జిల్లా క్రీడా జట్లను ఎంపిక చేస్తామని ఆ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్‌శేషుబాబు తెలిపారు. ఒకటో తేదీన మధ్యాహ్నం ఒంటి గంట నుంచి విజయవాడలోని ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా కళాశాలలో బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక పోటీలు, 3వ తేదీన ఉదయం 9 గంటలకు గాంధీనగర్‌లోని సర్ విజ్జి నగరపాలక సంస్థ స్విమ్మింగ్ పూల్‌లో స్విమ్మింగ్ జట్ల ఎంపిక, అదే రోజు ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో వెయిట్ లిఫ్టింగ్ జట్లను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. జనవరి ఒకటి, 1999 తర్వాత జన్మించి, ఇంటర్మీడియట్ రెగ్యులర్‌గా చదువుతున్న విద్యార్థులు ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఎంపిక సమయంలో పదో తర గతి ఒరిజనల్ మార్కుల జాబితా, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో సంబంధిత తేదీల్లో ఆయా ప్రాంతాల్లో హాజరవ్వాలని ఆయన సూచించారు.

ప్రణాళిక సిద్ధం..!

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబునాయుడికి నివేదించనున్నారు. ఆయన ఆమోదంతో త్వరలో పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజె క్టును ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) ఏర్పాటు చేయనున్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్త లకు, వ్యాపారులకు ఇక్కడ పరిశ్రమలు, ఆర్థిక యూనిట్లు నెలకొల్పేందుకు అవకాశం కల్పించనున్నారు. జక్కంపూడి ఆర్థిక నగరానికి (జెట్‌సిటీ) రాష్ట్ర పట్టణ మౌలిక వస తులు అభివృద్ధి కల్పన సంస్థ (ఏపీ టిట్కో; టౌన్‌షిప్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) బృహత్తర ప్రణాళికను రూపొందించింది. దీన్ని పీపీటీ తరహాలో సీఎంకు నివేదించనున్నారు.

ఇదీ ప్రణాళిక..!

దేశంలోనే తొలిసారిగా ప్రయోగాత్మకంగా ఆర్థిక నగ రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది. దీని బాధ్యతలను ఏపీ టిట్కోకు అప్పగించింది. ఇప్పటికే జక్కంపూడిలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన గృహా లను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ బస్టాండ్ నుంచి జక్కంపూడి సుమారు 10 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడ ఆర్థిక నగరానికి మొత్తం 265 ఎకరాలను కేటాయించారు.

❖ ఆర్థిక నగరం హరిత, నీలి నగరంగా జెట్‌సిటీ ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందించారు. 60 శాతం హరితం, నీరు ఉండే విధంగా రూపొందిం చారు. 40శాతం విస్తీర్ణంలోనే నిర్మాణాలు ఉంటాయి. రాజధాని పరిపాలన నగరం తరహాలో బృహత్తర ప్రణాళిక రూపొందించారు.

❖ జెట్‌సిటీలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, ఆర్థిక యూనిట్లు ఏర్పాటు చేస్తారు. ప్రధానంగా సాంకేతిక తరహా యూనిట్లు, గార్మెంట్స్, ఇతర ఆర్థిక యూనిట్లు ఉంటాయి. దీనికి ప్రత్యేకంగా భవనాలను నిర్మాణం చేస్తారు.

❖ జెట్ సిటీలో మొత్తం 1000 పారిశ్రామిక యూనిట్లు ఏర్పాటు చేస్తారు. 20 లక్షల చదరపు అడుగుల విస్తీ ర్ణంలో పారిశ్రామిక, ఆర్థిక యూనిట్లు నిర్మాణం చేస్తారు. అత్యాధునిక హంగులు, సాంకేతికత వసతు లతో వీటిని ఏర్పాటు చేస్తారు.

❖ జెట్ సిటీలో పారిశ్రామిక యూనిట్లు, ఆర్థిక యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా మొత్తం 22 వేల మందికి ఉద్యోగాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకు న్నారు. పరోంగా మరో 5వేల నుంచి 10వేల మంది వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తు న్నారు.

❖ ఏపీ టిట్కో ఆధ్వర్యంలో దాదాపు రూ.3వేల కోట్ల రూపాయలతో పీపీపీ పద్ధతిలో దీన్ని ఏర్పాటు చేస్తారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, వ్యాపారు లను గుర్తించి యూనిట్లు కేటాయిస్తారు. దీనికి ఎంపి కలు ఉంటాయి. అయితే ప్రైవేటు భాగస్వామ్య సంస్థ నిర్వహణ బాధ్యతలను తీసుకుంటుంది.

❖ యూనిట్లు ఏర్పాటు చేయడంతో పాటు నివాస కాలనీలు ఉంటాయి. అక్కడే షాపింగ్ మాల్స్, సినిమా కాంప్లెక్సులు, పాఠశాలలు, యోగా సెంటర్లు, రిక్రియేషన్ క్లబ్‌లు ఫుడ్‌ప్లాజాలు తదితరాలు ఏర్పాటు చేస్తారు.

❖ పారిశ్రామిక యూనిట్లలో వస్తువుల ఉత్పత్తి జరు గుతుంది. ఉదాహరణకు గార్మెంట్స్, ఫుట్‌వేర్, ఆహార పదార్థాల తయారీ కర్మాగారాలు ఇతర యూనిట్లు వస్తాయి. అన్నీ కాలుష్య రహిత కర్మాగారాలు పారిశ్రా మిక యూనిట్లు ఉంటాయి.

❖ జెట్ సిటీలో నివాస గృహాలను నిర్మాణం చేసి అర్హులకు కేటాయిస్తారు. వీటిని నాలుగు కేటగిరిలలో నిర్మాణం చేస్తారు. ఈ డబ్ల్యూఎస్ (నాలుగోతరగతి ఉద్యోగులకు), ఎల్‌ఐజీ (తక్కువ ఆదాయం ఉన్నవా రికి), ఎంఐజీ (మధ్యతరగతివారికి), హెచ్‌ఐజీ (అధిక ఆదాయం ఉన్న వర్గాలకు) తరహాలో వీటిని నిర్మాణం చేస్తారు.

❖ జెట్ సిటీకి మొత్తం 15వేల గృహాలు నిర్మాణం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వీటిని శాశ్వత ప్రాతిపదిక కేటాయిస్తారా.. లేక తాత్కాలికంగా కేటా యిస్తారా అనేది తేలాల్సి ఉంది.

❖ వినూత్న ఆలోచనలకు వ్యాపారాలకు ఇది నిల యంగా మారనుంది. ఈ ఆర్థిక నగరంలో మౌలిక వస తులను టిట్కో సమకూర్చుతుంది. అంతర్గత రహదా రులు, రవాణా వ్యవస్థ, మంచినీరు, మురుగునీటి వ్యవస్థ, పార్కులు, రిక్రియేషన్ క్లబ్‌లు అన్ని వసతులను సమ కూర్చుతారు. విద్యా, వైద్య సౌకర్యం కల్పిస్తారు.

❖ జక్కంపూడి వరకు మెట్రో నిర్మాణం చేయాలని నిర్ణయించారు. దీంతో విజయవాడ నగరానికి అనుసం ధానం కానుంది.

❖ ఆర్థిక నగరంతో పాటు జక్కంపూడి ప్రాంతంలోనే కేంద్ర ప్రభుత్వం మంజరు చేసిన ప్రధాన మంత్రి ఆవా స్‌యోజన కింద ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. వీటిని 300, 365, 430చదరపు అడుగుల్లో నిర్మాణం చేస్తారు. జీప్లస్ 5 అంతస్తులుగా నిర్మాణం చేయనున్నారు.

ప్రణాళిక ఆమోదించాల్సి ఉంది..!

విజయవాడ సమీపంలో జక్కంపూడిలో వినూ త్నంగా ఉపాధి కల్పన లక్ష్యంగా ఆర్థిక నగరాన్ని ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. దీనికి సంబంధించి బృహత్తర ప్రణాళికను ఏపీ టిట్కో రూపొందించింది. ఆధునిక వసతులతో పచ్చదనం, జలం ఉండే విధంగా జెట్‌సిటీ ఏర్పాటు అవు తుంది. దీని వల్ల వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఎస్పీవీగా టిట్కో ఉంటుంది. పీపీపీ పద్ధతిలో ఏర్పాటు చేయనున్నారు. ప్రణాళిక లను సీఎం ఆమోదించాల్సి ఉంది.

– బి.లక్ష్మీకాంతం, కలెక్టర్

కార్మికులనూ వదలని అవినీతి జలగలు

పోస్టుల క్రమబద్ధీకరణకు ముడుపులు

తిరువూరు, న్యూస్‌టుడే: లబ్ధిదారులకు పంపిణీ చేయగా మిగిలిన సామాజిక పింఛన్ల మొత్తాన్ని స్వాహా చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగుల్లో ఇద్దరు చివరకు కార్మికులను సైతం వదిలిపెట్టని విషయం వెలుగు చూసింది. కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న నలుగురు కార్మికుల పోస్టులను క్రమబద్ధీకరిస్తామని నమ్మబలికి రూ. లక్షలు దండుకున్నారు. తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి ఒకరు ఒక్కో కార్మికుడి నుంచి రూ. 50 వేల చొప్పున రూ. 2 లక్షలు తీసుకున్నారు. తమ పోస్టులు క్రమబద్ధీకరణ అవుతాయనే భావనతో అప్పులు చేసి మరీ నలుగురు కార్మికులు ఈ మొత్తాన్ని సదరు ఉద్యోగికి ముట్టజెప్పారు. తొమ్మిది నెలలు గడుస్తున్నా ఎలాంటి పురోగతి లేకపోవటంతో తాము మోసపోయామని భావించిన కార్మికులు తమ డబ్బులు తిరిగి ఇచ్చేయాలంటూ సదరు ఉద్యోగిపై ఒత్తిడి పెంచారు. రేపుమాపంటూ జాప్యం చేస్తుండటంతో విసిగి పోయిన కార్మికులు ఇటీవల గట్టిగా నిలదీశారు. దీంతో పరిస్థితి చేయి దాటిపోతుందని భావించిన ఉద్యోగి ఒక కార్మికుడి ఖాతాలో రూ. 49 వేలు జమ చేశారు. మిగిలిన ముగ్గురికి ఇప్పటి వరకు తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు. మరోవైపు ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న మరో ఉద్యోగి నుంచి ఇదే విధంగా రూ. 18 వేల చొప్పున తీసుకున్నారు. పింఛన్ల సొమ్ము వ్యవహారం పక్కదారి పట్టిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు నూజివీడు ఆర్డీవో సీహెచ్ రంగయ్య విచారణ చేపట్టిన నేపథ్యంలో బాధిత కార్మికులు తమను ఇద్దరు ఉద్యోగులు మోసం చేసిన తీరుపై ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధులయ్యారు. దీనిపై బుధవారం నూజివీడు వెళ్లి ఆర్డీవోను కలిపి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని కార్మికులు భావించగా పింఛన్ల సొమ్ము గోల్‌మాల్ వ్యవహారంలో మరో ముగ్గుర్ని ఆర్డీవో విచారిస్తున్న నేపథ్యంలో గురువారం నాటికి వాయిదా వేసుకున్నారు.



ఉద్యోగుల్లో ఆందోళన : సామాజిక పింఛన్ల సొమ్ము పక్కదారి పట్టిన వ్యవహారంపై విచారణ జరుగుతుండడంతో పింఛన్ల సొమ్ముతో పాటు పన్నుల రూపంలో వచ్చే మున్సిపాల్టీ ఆదాయానికి గండి కొట్టి తమ జేబులు నింపుకున్న మరికొందరు ఉద్యోగులు కలవరపాటుకు గురవుతున్నారు. ఎంత మందిని బాధ్యులుగా తేల్చి చర్యలు తీసుకుంటారనే విషయం సర్వత్రా చర్చనీయాంశమైంది. మరోవైపు ఇంతకు ముందు పనిచేసిన కమిషనర్లు మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావులను సైతం విచారణకు హాజరుకావాలని ఆదేశించినట్లు తెలిసింది.

ప్రజాప్రతినిధిని ఆశ్రయించిన ఉద్యోగులు : కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో విచారణ చేపట్టడంతో ఎవరిపై వేటు పడుతుందోనని ఆందోళనకు గురైన ఉద్యోగులు బుధవారం ఉదయం నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధిని ఆశ్రయించారు. తమను ఈ గండం నుంచి బయట పడేయమంటూ వేడుకున్నారు. అయితే అవినీతి, అక్రమాలతో మున్సిపల్ ప్రతిష్ఠను దిగజార్చిన ఉద్యోగుల విషయంలో కలగజేసుకోకూడదని పట్టణ, నియోజకవర్గానికి చెందిన నాయకులు భావిస్తున్నారు.

బ్యాంకుకు పరుగులు తీసిన ఉద్యోగులు! : సుమారు రూ. 18 లక్షలకు పైగా పింఛన్ల సొమ్ము గోల్‌మాల్ కావటంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎనిమిది మంది ఉద్యోగులు బుధవారం సమావేశమై ఇద్దరు కమిషనర్లతో కలిపి పది మంది ఉండటంతో తలా కొంత మొత్తం జమ చేయాలని నిర్ణయానికి వచ్చారు. అయితే వీరిలో ఒక ఉద్యోగి, గతంలో పనిచేసిన కమిషనర్ తాము ఇచ్చేది లేదని, ఎవరైతే స్వాహా చేశారో వారే కట్టాలంటూ ఖరాఖండిగా తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది.. దీంతో మిగిలిన ఉద్యోగులు అప్పటికప్పుడు తెలిసిన వారి నుంచి చేబదులుగా తీసుకుని డీఆర్‌డీఏ ఖాతాలో జమ చేసేందుకు బ్యాంకుకు పరుగులు తీసినట్లు సమాచారం.

హస్తకళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

దేశాయిపేట(గొడుగుపేట) : హస్తకళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పి. ప్రసాద్ అన్నారు. పట్టణంలోని దేశాయిపేటలో కలంకారీ ప్రింటింగ్‌లో ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హస్తకళల అభివృద్ధి కమిషనర్, జౌళిమంత్రిత్వశాఖ ఆర్థిక సహకారంతో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కలంకారీని ప్రోత్సహించడంతో పాటు పలువురికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో వివిధ ప్రాంతాల్లో ఒక్కో బ్యాచ్‌కు 40మందికి శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణా కాలంలో ఒక్కో అభ్యర్థికి నెలకు రూ. 3,600ల చొప్పున అందిస్తామని, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులతోపాటు పలువురు నిపుణలతో శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. పట్టాబి సంస్థ డైరెక్టర్ దిట్టకవి శ్రీనివాసాచార్యులు, వివిధశాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. నేర్చుకున్న శిక్షణ వినియోగించుకుని అభ్యర్థులు స్వయం ఉపాధిద్వారా జీవితంలో స్థిరపడాలని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్ తదితరులు

వృక్షశాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

పెడన, న్యూస్‌టుడే: స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రానికి అతిథి అధ్యాపకుడిగా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి. దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వృక్షశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ 50 శాతంపైగా మార్కులతో పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసేందుకు అర్హులని చెప్పారు. పూర్తిచేసిన దరఖాస్తులను సెప్టెంబరు 1వ తేదీలోగా తమకు అందజేయాలని కోరారు.

స్వయం ఉపాధితో ఆర్థిక స్వావలంబన

పురపాలికలో మెప్మా బజారు ప్రారంభం

పెడన, న్యూస్‌టుడే: మహిళలు స్వయం ఉపాధి రంగాలవైపు ఆసక్తి చూపాలని మున్సిపల్ ఛైర్మన్ బండారు ఆనందప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) డ్వాక్రా ఉత్పత్తుల విక్రయాల లక్ష్యంగా మెప్మా బజారును ఏర్పాటు చేసింది. బజారును ప్రారంభించిన అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే సమాజం ప్రగతి పథాన పయనిస్తుందన్నారు. పట్టణంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన మెప్మా బజారులో మొత్తం 9 స్టాళ్లు ఏర్పాటు చేశారు. కలంకారీ తదితర ఉత్పత్తులను ప్రదర్శన, విక్రయం కోసం ఉంచారు. మధ్యాహ్నానికి రూ. 18,036 విలువైన విక్రయాలు జరిగాయని మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ పి. రమేష్‌బాబు చెప్పారు. పట్టణంలో 401 బృందాల్లో 4,128 మంది మహిళలు ఉండగా బుధవారం 807 మంది హాజరయ్యారని అన్నారు.



మెప్మా బజారులో ఉత్పత్తులు విక్రయిస్తున్న మహిళలు

స్వయం ఉపాధిలో శిక్షణకు దరఖాస్తులు : స్వయం ఉపాధిలో శిక్షణకు ఆసక్తిగల మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. టైలరింగ్‌కు 183, మగ్గం వర్క్‌కు 208, ఉపాధ్యాయ శిక్షణకు 41 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ టి. నాగేశ్వరరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్ జె. వెంకటేశ్వరరావు, టైలరింగ్ శిక్షకురాలు ఎన్. సుధ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం

సినిమాలు

శ్రీనటరాజ్- **నక్షత్రం,** రేవతి- **ఫిదా,** మినీరేవతి- **లై,** శ్రీవినాయక్- **జయ జానకి నాయక,** సిరికృష్ణ- **అర్జున్‌రెడ్డి,** సిరివెంకట్- **వివేకం,** వెంకటేశ్వర- **నేనే రాజు నేనేమంత్రి,** రాంశాంతి- **గౌతమ్‌నంద,** రామరాజు- **ఆనందోబ్రహ్మ,** బృందావన్- **వివిపి-2**

నియోజకవర్గంలో నేడు

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని బొర్రపోతుపాలెం గ్రామంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, బుద్దాలపాలెం గ్రామంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గ్రామసభలను నిర్వహించనున్నారు.

❈ ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నోబుల్ కళాశాలలో వివిధ పోటీలను చరిత్రశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

❈ నోబుల్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం సదస్సులు నిర్వహిస్తారు.

❈ స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పర్యటిస్తారు.

❈ గురువారం ఉదయం నుంచి జిల్లా కోర్టు సాయిబాబా దేవాలయంతో పాటు భాస్కరపురం, గుప్తా సెంటరు తదితర దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. పలు దేవాలయాల్లో అన్నదానాలు నిర్వహిస్తారు.

జ్వరంతో వస్తే మందులిచ్చేదెవరు!

బందరు మండలంలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో గ్రామీణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే మండలంలోని రెండు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో కలిపి రెండు వందల పైచిలుకు కేసులు నమోదవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులును ఎదుర్కొంటున్నారు. తాళ్లపాలెం పీహెచ్‌సీలో పరిస్థితి మెరుగ్గానే ఉన్నప్పటికీ చిన్నాపురం పీహెచ్‌సీలో మాత్రం సిబ్బంది కొరత కారణంగా రోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కేవలం సబ్‌సెంటర్ల పరిధిలోని ఏఎన్‌ఎంల సాయంతోనే పీహెచ్‌సీని నెట్టుకొస్తున్న పరిస్థితి. నిపుణులు లేకపోవడంతో కాస్త పెద్దజబ్బులు వస్తే బందరుకు పరుగెత్తుకు రావాల్సి వస్తోంది. ఈ విషయాన్ని ఇటీవల కలెక్టర్ లక్ష్మీకాంతం దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి మార్పు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



చిన్నాపురం పీహెచ్‌సీలో ఏఎన్ఎంలే వైద్యం చేస్తున్న దృశ్యం

- విజృంభిస్తున్న విషజ్వరాలు..
- చిన్నాపురం ఆస్పత్రిలో వేధిస్తున్న సిబ్బంది కొరత
- తాళ్లపాలెంలో ఫర్వాలేదు

న్యూస్‌టుడే-పోర్టురోడ్డు

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు గాను బందరు మండలంలోని తాళ్లపాలెం, చిన్నాపురం గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. రెండు పీహెచ్‌సీలకు సంబంధించింది మొత్తం 14 కేంద్రాలు పల్లె ప్రాంత ప్రజలకు సేవలందిస్తున్నాయి. మారిన వాతరవరణం దృష్ట్యా ఇటీవల విషజ్వరాలు బాగా పెరిగాయి. తాళ్లపాలెం పీహెచ్‌సీలో జులై, ఆగస్టు నెలలకు సంబంధించి మొత్తం 154 కేసులు నమెదు కాగా, చిన్నాపురంలో మాత్రం కేవలం ఆగస్టు నెలలోనే 187 జ్వరం కేసులు నమోదయ్యాయి. వీటిలో అత్యధికసంఖ్యలో విషజ్వరాల బారిన పడతున్న వారే ఉండటం గమనార్హం. తాళ్లపాలెం, చిన్నాపురం గ్రామాల పీహెచ్‌సీలకు సగటున ఒక్క రోజుకు సుమారు 75-80 వరకు ఓపీ ఉంటుంది. వీరిలో ఎక్కువ మంది జ్వరపీడితులే ఉంటున్నారు. రెండు పీహెచ్‌సీల్లోనూ మందులు అందుబాటులో ఉండడం కొంతవరకు ఉపశమనం లభిస్తుంది.

సిబ్బంది కొరతతో అందని వైద్యసేవలు

తాళ్లపాలెం పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యాధికారులు అవసరం ఉండగా కేవలం డా. మౌనిక ఒక్కరే సేవలందిస్తున్నారు. ముగ్గురు స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్ట్, ల్యాబ్‌టెక్నీషియన్, ఎంపీహెచ్‌వో రోగులకు వైద్యసేవలందిస్తున్నారు. ఒక వేళ డాక్టర్ ఏవైనా కారణాలతో సెలవు పెట్టినప్పటికీ స్టాఫ్ నర్సుల రూపంలో ప్రత్యామ్నాయం ఉంది. అయితే చిన్నాపురంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. కనీసం ఏఎన్ఎంలు కూడా లేకపోవడంతో సబ్‌సెంటర్ల నుంచి ఏఎన్‌ఎంలు వచ్చి చికిత్సలు చేయాల్సిన దుస్థితి దాపురించింది. ఈ విషయం పలుమార్లు మంత్రుల వద్దకు, డీఎంహెచ్‌వో దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి నియామకాలు చేపట్టకపోవడంతో గ్రామీణులకు వైద్య అందనిద్రాక్షగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం పనిచేస్తున్న డా. నిరంజన్ సొంత కారణాల దృష్ట్యా సెలవుపై వెళ్లారు. నిబంధనల మేరకు పీహెచ్‌సీలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లు, ఒక ఫార్మాసిస్ట్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ముగ్గురు ఎల్‌డీసీలు, ల్యాబ్ టెక్నీషియన్, ఎంపీహెచ్‌వో, పీహెచ్ఎన్ ఉండాలి. అయితే చిన్నాపురం పీహెచ్‌సీలో మాత్రం కనీసం ఒక్కరంటే ఒక్క వైద్యుడు కూడా లేకపోగా కనీస సిబ్బంది కూడా లేని పరిస్థితుల్లో అత్యంత దయనీయ పరిస్థితుల్లో పీహెచ్‌సీ నడుస్తోంది.

పల్లెనిద్రలో కలెక్టర్‌కు తెలిపినా..

ఇటీవల చిన్నాపురం గ్రామంలో కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లెనిద్ర చేశారు. ఆ సమయంలోనే పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యల గురించి అక్కడి వారు కలెక్టర్‌కు ఏకరువు పెట్టారు. అవసరమైన ఫ్యానుల సదుపాయం అయితే సమకూరింది కానీ రోగులకు అత్యంత అవసరమైన సిబ్బందిని మాత్రం ఇప్పటివరకు నియమించలేదు. ఉన్న ఒక్క డాక్టర్ సెలవు మీద వెళ్లిపోవడంతో పరిసర సబ్‌సెంటర్ల పరిధిలోని రోగులంతా కాస్త పెద్దజబ్బులు చేస్తే అలో లక్ష్మణా.. అంటూ మచిలీపట్నం ధర్మాసుపత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది. కనీసం ప్రమాదంలో గాయపడితే కట్లుకట్టే వారు కూడా లేకపోవడంతో పీహెచ్‌సీ ఎటువంటి దుస్థితిలో నడుస్తోందనే విషయం అర్థమవుతోంది. సిబ్బందిని నియమించాలని ఆ ప్రాంతవాసులు, పీహెచ్‌సీ సిబ్బంది చేసిన అభ్యర్థలన్నీ బుట్టదాఖలే అయ్యాయి. దీంతో చిన్నాపురం పరిసర ప్రాంతాల్లో జ్వరాలు వచ్చిన వారు చాలా మంది ప్రయివేటు ఆసుపత్రులను కూడా ఆశ్రయిస్తూ రూ. వేలు వదిలించుకుంటున్నారు. కనీసం డిప్యూటేషన్ మీద అయినా వైద్యుడ్ని నియమిస్తే కాస్త ప్రయోజనం ఉంటుంది.



తాళ్లపాలెం పీహెచ్‌సీలో రోగులకు చికిత్స చేస్తున్న డా.మౌనిక

సరైన చికిత్స అందిస్తున్నాం

ఆస్పత్రికి వస్తున్న వారిలో ఎక్కువగా విషజ్వరాలతో బాధపడుతున్న వారే ఉంటున్నారు. వారికి అవసరమైన వైద్యసేవలు అందిస్తున్నాం. మందులు కూడా అన్నీ అందుబాటులో ఉన్నాయి. జ్వర తీవ్రత ఎక్కువ ఉన్నవారికి అప్పటికప్పుడే సెలైన్ ఎక్కిస్తున్నాం. ప్రస్తుతానికైతే ఎటువంటి సమస్యలు లేవు. కేవలం వాతావరణం మార్పు వల్ల జ్వరాలు వస్తున్నాయి. వాటి గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సిబ్బంది ఎప్పుడూ అందుబాటులోనే ఉంటారు.

- డా.మౌనిక, తాళ్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి

కాలనీ కబుర్లు

భాస్కరపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని చింతగుంటపాలెం పెట్రోలు బంకు సమీపంలోని డ్రెయిన్‌పై ఉన్న సిమెంట్ రాయి రహదారికి అడ్డుగా ఉంది. దీంతో ప్రయాణికులు రాత్రి సమయాల్లో ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాలకులు స్పందించి వెంటనే దాన్ని తొలగించాలని కోరుతున్నారు.

★ కబేళా ప్రాంతంలో ఉన్న కచ్చా డ్రెయినేజీ వల్ల పారిశుద్ధ్యం లోపిస్తుందని వెంటనే శాశ్వతంగా సిమెంట్‌తో నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

★ శారదానగర్‌లోని ప్రధాన రహదారికి సమీపంలోనే చెత్త, ఇతర వ్యర్థాలను పారబోస్తున్నారు. దీని కారణంగా చెత్త గాలికి ఎగిరి ప్రయాణికులపై పడుతుంది. సమీపంలో నివసించే వారి గృహాల్లోకి చేరుతున్నాయని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెత్తకుండీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

★ పరాసుపేటలోని పలు ప్రాంతాల్లో పశువులు రాత్రి సమయాల్లో రహదారుల పైకి చేరి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. అభినందనా టైలర్స్‌వద్ద, కేకేఆర్‌గౌతమ్ పాఠశాల వద్ద,దిమ్మలసెంటరులో,సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల వద్ద,క్లబ్ సమీపంలో, ఎన్‌జీవోస్ కాలనీలో ఈ సమస్య ఎక్కువగా ఉంది.

రైతుబజారు కూరగాయల ధరలు (నిన్నటివి)

ధరవరలు

కిలో రూపాయల్లో: వంగ 25 బెండ 12, దొండ 20, టమాట 29, సొర 08, 10, దోస 12, బంగాళదుంప14, పచ్చిమిర్చి 20, బీర 14, బీట్‌రూట్ 26, బీన్స్ 52, అలసందలు 20, చిలకడదుంప 30, క్యాబేజీ 20, అరటికాయ 7, 8, మునగ 05, 04, చామ 26, కాకర 14, కంద 24, కీరదోస 20, క్యాప్సికం 46, ఉల్లిపాయలు 23, క్యారెట్ 46, కొత్తిమీర 14, 07, గోరుచిక్కుడు 20 గురువారం ఉదయం 7గంటలవరకు మాత్రమే ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి ల్యాండ్‌ఫోన్ 220100కు చేసి సంప్రదించవచ్చు.

ప్రతి అర్జీని పరిష్కరిస్తాం: ఎమ్మార్వో



గ్రామసభలో ప్రసంగిస్తున్న తహసీల్దారు నారదముని

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: మీ ఇంటికీ మీ భూమి గ్రామసభల సందర్భంగా రైతులు ఇచ్చిన ప్రతి అర్జీని తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని అరిశేపల్లి గ్రామంలో మీ ఇంటికీ మీ భూమి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రైతుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభలను నిర్వహిస్తున్నామన్నారు. పాస్‌పుస్తకాల్లో తప్పులు సరిచేయడం, అడంగళ్‌లో తప్పొప్పులను సరిచేయడం, భూమిని సరిగా సర్వే చేసి పంపిణీ చేయడం వంటి అన్ని సమస్యలను గ్రామసభలో పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో రైతులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించే దిశగా చర్యల్లో భాగంగా కొన్ని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామన్నారు. తప్పకుండా రైతులకు న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. గ్రామసభకు సంబంధించి మొత్తం 59 అర్జీలను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే:

- మండల పరిధిలోని నెలకుర్రు, పెదయాదర తదితర గ్రామాలకు చెందిన వినాయకులను గురువారం మంగినపూడి బీచ్ వద్ద నిమజ్జనం చేశారు.
- గుండుపాలెం గ్రామంలో వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు.
- చిన్నాపురం గ్రామ శివారు వెంకటాపురం వద్ద చేపట్టిన వంతెన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.
- వాడపాలెం గ్రామంలోని పలు రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. పాలకులు స్పందించి అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

చిట్టిగూడూరు (గూడూరు గ్రామీణం), న్యూస్‌టుడే: మానవ అక్రమరవాణా నిరోధంపై క్రాసా సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచి వీర్లకృష్ణ పాల్గొని సంస్థ సేవలను ప్రశంసించారు. బాల్య వివాహాలు, గృహహింస, మానవ అక్రమ రవాణా తదితర అంశాలు, తీసుకోవలసిన జాగ్రత్తలతో ముద్రించిన కరపత్రాలను సంస్థ డైరెక్టర్ టి.ఏసుపాదం గ్రామంలో పంపిణీ చేశారు.

మచిలీపట్నం

ఇంటింటికీ సంక్షేమం..ప్రతి వార్డు అభివృద్ధి





- పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ బాబా ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాదు, పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు

గొడుగుపేట, న్యూస్‌టుడే: ఇంటింటికీ సంక్షేమం పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధి చేసేలా కృషిచేస్తున్నామని మున్సిపల్ ఛైర్మన్ బాబాప్రసాద్ అన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రగతి..ప్రజాసంక్షేమం లక్ష్యంగా గతంలో ఎన్నడూ చేయని విధంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో రిజర్వాయర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రెయినేజీ సమస్య పరిష్కరించడానికి ఏళ్లతరబడి మేటవేసుకుపోయిన ప్రధాన డ్రెయిన్లలోని సిల్టుపనులు చేపట్టామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ కొనకళ్ల నారాయణరావుల సహకారంతో రూ.68కోట్లతో డ్రెయినేజీ నిర్మాణపనులు చేపట్టామని వివరించారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణం కూడా చేపట్టామన్నారు.

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ఆయా వార్డుల్లో చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేయకపోవడంతోపాటు గుత్తేదారుల అలసత్వం కారణంగా ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉండిపోతున్నాయని అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రతిపక్షనేత అచ్చాబాతోపాటు సభ్యులు మేకల వెంకట సుధాకర్, గూడవల్లి నాగరాజు తదితరులు చెప్పారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు సక్రమంగా జరగకపోవడంతో అంచనాల వ్యయం కూడా పెరిగిపోతుందని, ఎందుకు ఆయా గుత్తేదారుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. దీనిపై పాలకపక్షసభ్యులు గనిపిశెట్టి గోపాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అజెండాలోని పదో అంశంలోని పనికి టెండరు దాఖలు చేసిన నరేంద్ర చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అతన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథంతోపాటు పలువురు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్ష సభ్యులు లేచి పనుల్లో జాప్యం చేసి పురపాలక సంఘానికి నష్టం కలిగించే గుత్తేదారులు అందరికీ నోటీసులు జారీచేసి బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలన్నారు. దీనిపై ఛైర్మన్ అధికారులను పిలిచి ఆగ్రహం వ్యక్తం చేశారు.

నత్తనడకన డ్రెయిన్ల నిర్మాణం

పట్టణంలో డ్రెయిన్ల నిర్మాణపనులకు నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టడానికి గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో పనులు జరగడం లేదని ప్రతిపక్షసభ్యులు చెప్పారు. పాలకపక్ష సభ్యుడు నారగాని ఆంజనేయప్రసాదు లేచి పక్కనున్న పెడన మున్సిపాలిటీలో డ్రెయిన్లనిర్మాణం వేగంగా జరుగుతుందని, ఇక్కడ ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష సభ్యుడు సుధాకర్ మాట్లాడుతూ అజెండాలోని అంశాల్లో చేపట్టిన పనులకు జీఎస్టీ లేకుండా ఎలా ఆమోదం కోరతారని, ఒక వేళ జీఎస్టీ విధిస్తే దానిని ఎవరు భరిస్తారని దానికి అధికారులు సమాధానం ఇవ్వాలని ప్రశ్నించారు. దీనిపై కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకోగా అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతానికి జీఎస్టీపై ఎలాంటి విధి విధానాలు తమకు రాలేదని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కౌన్సిల్ ఆమోదంతో చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పరాసుపేట కూడలి అభివృద్ధిపై వాగ్వాదం

పట్టణంలోని పరాసుపేట కూడలిని రూ.4.97లక్షలతో అభివృద్ధి చేయడాన్ని ప్రతిపక్ష సభ్యులు తప్పుబట్టారు. సుధాకర్, శీలం మారుతీరావు తదితరులు మాట్లాడుతూ జాతీయరహదారిపై అనుమతులు లేకుండా ఐలాండ్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. కూడలిలో ప్రముఖ క్రికెటర్ సీకె నాయుడు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే విగ్రహం తొలగించి అవమానించారని అంటున్న సమయంలో వార్డు కౌన్సిలర్ కొట్టే వెంకట్రావు లేచి పట్టణానికి చెందిన జాతీయ తొలిక్రికెటర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆయన్ని గౌరవిస్తుంటే దాన్ని తొలగించి వైకాపా నాయకులు అవమానించారని అన్నారు. అవమానించింది మీరంటే మీరు అంటూ ఇరు పక్షాలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఈ అంశంపై కొద్దిసేపు ఘర్షణ చోటుచేసుకుంది. చిన్న చిన్న వాగ్వాదాల నడుమ అజెండాలోని అంశాలను ఆమోదించారు. కౌన్సిల్‌సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

కాలనీల్లో పారిశుద్ధ్య చర్యలు



రాడార్ కేంద్రం సమీపంలో కొబ్బరిబొండాలను తీయించిన అనంతరం ఇలా..

భాస్కరపురం, న్యూస్‌టుడే: స్థానిక భాస్కరపురం, విశ్వబ్రాహ్మణ కాలనీ, ఆదర్శనగర్ ప్రాంతాల్లో అధికారులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.'ప్రజా ఆరోగ్యంపై చిన్న చూపా' అనే శీర్షికత మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పురపాలక సంఘ అధికారులు స్పందించారు. రాడారు కేంద్రం సమీపంలో పడవేసిన ఖాళీ కొబ్బరి బొండాలను బుధవారం జేసీబీ సాయంతో తీయించారు. ఆదర్శనగర్‌లో జనావాసాల మధ్య చేరిన మురుగు నుంచి దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందు పిచికారీ చేశారు. విశ్వబ్రాహ్మణ కాలనీలో నిలిచి పోయిన వర్షపునీటిలో ఆయిల్‌బాల్స్‌ను వేశారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమాల పట్ల స్థానికుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

స్పందనకు వందనం

తల్లిదండ్రులను చూడడం పిల్లల బాధ్యత



వృద్ధులకు చట్టాల గురించి వివరిస్తున్న న్యాయమూర్తి పీఆర్ రాజీవ్

ఈడేపల్లి (గొడుగుపేట), న్యూస్‌టుడే: తల్లిదండ్రులను చూడటం పిల్లల బాధ్యతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పీఆర్ రాజీవ్ అన్నారు. ఆయన బుధవారం పట్టణంలోని ఈడేపల్లి వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం అనేక చట్టాలు అందుబాటులో ఉన్నాయని, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను నిర్లక్ష్యంచేస్తే పిల్లల వద్దనుంచి మనోవర్తి పొందే అవకాశాన్ని చట్టం కల్పిస్తుందని అన్నారు. అనంతరం ఆయన ఆశ్రమంలో వసతుల గురించి వృద్ధులను ఆరాతీశారు. వృద్ధులకు ఎలాంటి సమస్యలు ఉన్నా న్యాయసేవాధికారసంస్థ ఉచిత న్యాయసహాయాన్ని అందిస్తుందని అన్నారు. ఈ అవశాన్ని వినియోగించుకోవాలని కోరారు. న్యాయవాది రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని అంశాల్లో రాణించాలి

పోర్టురోడ్డు, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా అన్ని అంశాల్లోనూ రాణించాలని నోబుల్ కళాశాల ప్రిన్సిపల్ అనీలా అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నోబుల్ కళాశాల చరిత్రశాఖ ఆధ్వర్యంలో ఆయా కళాశాల విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకం అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అనీలా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. చరిత్ర శాఖాధిపతి ఎం.జాషువా మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకే ఈ పోటీలను నిర్వహించామనీ, మొత్తం ఆరు కళాశాలలు పాల్గొనాల్సి ఉండగా మూడు కళాశాలల విద్యార్థులు మాత్రమే పాల్గొన్నారన్నారు. నోబుల్ కళాశాల, శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల, పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో తమ కళాశాలల తరపున ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపారు. పోటీల్లో పుల్లారావు అనే విద్యార్థి గీసిన చిత్రం పలువురి ప్రశంసలు అందుకుంది. కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకుడు రంగారావు తదితరులు పాల్గొన్నారు.



పోటీలను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపల్ అనీలా, జాషువా తదితరులు

EENADU CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

TATA Ace, TATA Magic, Ape పాసింజర్, మోడల్, 10, 11, 12, 13, 14, 15, 16, వెహికల్స్ అమ్మకం. ✆ 99495 58181, 99488 37166.

BUSINESS SERVICES

Export-Import Business Training Classes (Batch-122) @ Vijayawada from 8th-10th Sep. Book before 1st Sep. Call: 8106649400

BUSINESS OFFER

Data Entry new projects available with good payout for long term contract. Office setup mandatory with min 5-8 systems ✆ 8978148055

ప్లాస్టిక్ పరిశ్రమ మీ ఇంటివద్దనే. మెషిన్లు అమ్మకం, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం, నెలకు 20 వేలు పైగా ఆదాయం, అగ్రిమెంట్ కలదు. సుందర్ ఎం॥పై॥, ✆ 97054 98444.

గ్లోబల్ శిక్షణ: పేపర్ ప్లేట్, కాండిల్, LED తయారు చేసి ఇంటి నుండి రోజు Rs.2,000- 5000 సంపాదించండి. ముడి పదార్థం ఉచితం. తిరిగి కొనుగోలు ✆ 07210009389, 09818729366.

ప్లాస్టిక్ పరిశ్రమ – మెషిన్లు అమ్మకం. ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. RJ ఎం॥ ప్రై॥ ✆ 95818 45120.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, సెల్: 90302 68788.

PACKERS & MOVERS

Zee Packers & Movers ★ మీ ఇంటి సామాన్లు చేరవేయుటలో నమ్మకమైన సంస్థ. లోకల్/ ఆల్ ఇండియా సర్వీస్ ✆ 98858 88786, 98856 36363.

EDUCATION

HOME TUITIONS

ప్రత్యూష హోం ట్యూషన్స్ LKG To P.G, B.Tech, Eamcet, NEET, JEE, IIT, CA, CPT, GRE, E & H కంప్యూటర్స్ ఆల్ హోంట్యూటర్స్‌కు. ✆ 0866-6535749, 92900 05677.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

మద్యపానం మానేయడంఎలా? బరువు పెరగడానికి / తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు. విజయవాడ: శ్రీశరణం లాడ్జ్, పాత బస్టాండ్ వద్ద, బందర్ రోడ్, ప్రతీనెల 2, 16 తేదీల్లో మందులు.

HOME NEEDS

MOSQUITO SCREENS

Image మస్కిటోనెట్స్ డోర్స్ & విండోస్, మాడ్యులర్‌కిచెన్, చిమ్నీ + Hobs @ పాలిక్లినిక్‌రోడ్, బెంజిసర్కిల్ దగ్గర VJA ✆ 98494 23555, 98661 56677.

PAYING GUEST ACCOMN.

GUEST HOUSE

T-Emperor Service Apts A/C Vididhi House for 100 Pax ★ Guest House ★ individual Rooms ★ Banquet Hall 150 Pax Siddartha Nagar ✆ 99518 49755.

విజయవాడ జయప్రకాష్ నగర్‌లో 2 BHK మరియు కారిడార్‌తో 4 A/Cలు, డైనింగ్, 2 సోఫాసెట్స్, 3 బెడ్స్, గీజర్, TVతో నెలవారీగా గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. ✆ 93477 77447.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

శ్రీలలితా హోమ్ కేర్ & నర్సింగ్ సర్వీసెస్, వృద్ధులకు, బెడ్ పేషంట్లకు 24 గం॥లు మీ ఇంటి వద్దనే అన్ని రకముల సేవలు, ఆయాలు, నర్సులు, అటెండర్లను పంపబడును. ✆ 96032 49911/22

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

FLAT FOR SALE

S.Ft. 2,800/-లకే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు (VJA), IT పార్కు వద్ద కేసరపల్లిలో RO వాటర్, సోలార్ వాటర్, వాటర్ సాఫ్ట్‌నర్స్, జిమ్, పార్కింగ్ టైల్స్‌తో 2&3 BHK అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. 94401 20033, 73372 43565.

బందరురోడ్డు సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి ఎదురుగా 3 BHK అపార్టుమెంట్ అమ్మకమునకు కలదు. బందరురోడ్డుకి అతిదగ్గరలో. ✆ 91609 06566.

కానూరు సిద్ధార్థ కాలేజ్‌కి అతి దగ్గర లిఫ్ట్, కార్‌పార్కింగ్, జనరేటర్, కబోర్డ్స్, సీలింగ్ N/F గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్ వారికి ప్రాధాన్యత. ✆ 83099 39009.

Enikepadu NH-5 to 0.2 KM CRDA Approved 2 & 3 BHK 40 Deluxe Flats ★ 80 Ft Road Facing ★ Loan Facility ★ Contact: 99497 22727.

బందరు రోడ్డుకు అతి సమీపమున అశోక్‌నగర్ నందు Floor కు రెండు ఫ్లాట్స్ చొప్పున నిర్మించనున్న 3 BHK Flats అమ్మకమునకు కలవు. ✆ 73829 81107.

HOUSE FOR SALE

2 BR ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో ఆక్యుపేషన్‌కు అనువుగా అమ్మకానికి కలవు & ఇండిపెండెంట్ డూప్లెక్స్ హౌస్, 184 చ॥గ॥, 3400 చ॥అ॥లలో కొత్తగా నిర్మించి 2 కార్ల పార్కింగ్‌తో కానూరులో అమ్మకానికి కలవు. ✆ 98665 75257.

41 లక్షలకే Benz Circle కు 12 KM పరిధిలో 183 చ॥గ॥లో నిర్మిస్తున్న ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు 80% Loan సౌక॥తో అమ్మకం. ✆ 80961 23123.

LAND FOR SALE

కేసరపల్లి ఊరిలో ఉడా అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ ప్రక్కన 77 సెంట్లు పొలము అమ్మకానికి కలదు. ✆ 98495 78475.

PLOT FOR SALE

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

నున్న – అడవినెక్కలం కుశలవనగర్ ఎంప్లాయీస్ కాలనీలో తక్షణ ఇంటి నిర్మాణానికి ప్లాటు చ॥గ॥ 4,600/- & మాదలవారిగూడెం వద్ద 1584 చ॥గ॥, చ॥గ॥ 4,300/- ✆ 83090 94588.

COMMERCIAL SPACE FOR SALE

విజయవాడ, సూర్యారావు పేట, కోవెలమూడివారి వీధి (స్వాతి ప్రెస్ రోడ్డు)లో గల (ఈశాన్యం బిల్డింగ్), నూతన కట్టడం, విస్తీర్ణం: చ.అ. 2732లు, పార్కింగ్ ఏరియా చ.అ. 200 గల 2వ అంతస్థు అమ్మకమునకు కలదు. ✆ 99852 14517.

LEASE / RENT

VJA BRTS రోడ్ మోడరన్ సూపర్ మార్కెట్ జంక్షన్ చెర్రీస్ బార్ ఎదురుగా G+3 బిల్డింగ్ సుమారు 6 వేల చ.అ. పార్కింగ్ సౌకర్యంతో బ్యాంకులు/ ఆఫీసులకు విడిగా/మొత్తంగాగాని లీజుకు ఇవ్వబడును. ✆ 90001 91144.

WANTED

ఖాళీస్థలం కావలెను: కానూరు, సింగ్‌నగర్, రామవరప్పాడు, గురునానక్‌నగర్ ఏరియాలలో 350 చ.గ. - 500 చ.గ.ల లోపు స్థలం కావలెను. నో బ్రోకర్స్. ✆ 99897 43699.

TO-LET

SLV అంజని హైట్స్, Opp: పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజి అన్ని సౌకర్యాలతో గేటెడ్ కమ్యూనిటీలో 3 BHK ఫ్లాట్స్ అద్దెకు కలవు. ✆ 99122 43303, 91776 66066.

LIC కాలనీ నెల్సన్ మండేలా పార్క్ ప్రక్కన పార్క్ఎవెన్యూ 2250 S.Ft, E/F లిఫ్ట్, కార్‌పార్కింగ్‌తో అద్దెకు ఇవ్వబడును. ✆ 0866-2435657, 93944 35657.

రామవరప్పాడురింగ్ Kay హోటల్ వెనుక E/F 2500 S.Ft డూప్లెక్స్ 3 B/R ఇల్లు అన్ని సౌ॥లతో (3 A/Cలు, గీజర్, ఫ్రిజ్, కాట్స్, దివాన్, పరుపులు, For Res/ Comm/ గెస్ట్‌హౌస్) ✆ 83093 43977.

చుట్టుగుంట సెంటర్, BSNL ఆఫీసు ఎదురు సందు JMD భవన్ G/Fలో (తూర్పు) 1600 చ॥అ॥ 3 BHK ఫ్లాట్ కార్ పార్కింగ్, AC, ఫర్నీచర్‌తో సహా ఫ్యామిలీస్/ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 04646

COMMERCIAL

విజయవాడ బెంజి కంపెనీ దగ్గర NH ప్రక్కన శ్రీ రామ్‌నగర్ నందు 4200 Sft గోడౌన్స్‌కు కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. Ph No. 9908046666, 9705977715

ఏలూరురోడ్డు, రామమందిరం వీధిలో, సుమారు 1000 S.Ft. గల 1st ఫ్లోర్, W/F, 3 పోర్షన్లు, విడివిడిగా లేదా మొత్తంగా అన్ని వసతులతో ఆఫీసు/ రెసిడెన్షియల్‌కు అద్దెకు. ✆ 81219 99800.

SECONDS SALE

శ్రీ బాలాజీ ట్రేడర్స్ పాత డబుల్ కాట్, ఫర్నీచర్, బీరువాలు, A/C లు, ఫ్రిజ్‌లు, కంప్యూటర్స్, బ్యాటరీలు, పాత కలప దర్వాజాలు, మోటర్లు, ఐరన్ గ్రిల్స్ కొనబడును, అమ్మబడును. ✆ 98488 37259.

JOBS

Wanted Telecallers 2 "Y" Exp. Female Non Locals Only. Accomidation Free Per Month 30,000/- Machilipatnam. ✆ 95150 48039.

Jobs in Singapore & Malaysia. Salary + OT, Room + Food. Qul: 10th to PG: Dial Institutions. ✆ 94939 18211.

Wanted Asst. Warden/ Warden: Expd/ Ex Serviceman preferred. Cont: NTTF Technical Training Centre, Davajigudem, Gannavaram - 521 101, Krishna Dist. ✆ 08676 - 252472. Email: gtc@nttf.co.in

Wanted Marketing Executives Lady Office Incharges (with Inter) Smart Kitchen 'n' Interiors, Near Manorama Hotel, MG Road, VJA. ✆ 90630 10101.

సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. మంచి జీతం+కమీషన్ మరియు టీం ఉన్న ఏజెంట్లు కావలెను. ✆ :89995 55666, 90006 16677.

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ విజయవాడ ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన వారు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో అనుభవం కల్గినవారు మరియు సెక్యూరిటీ గార్డ్స్‌గా పనిచేయుటకు సిబ్బంది కావలెను. ✆ 88863 24444.

Wanted Accountants with 5+ Yrs Exp in Construction Industry to work in Bhadrachalam, Anuppur (MP), Korba (CG) ★ walk-in from 10 AM - 6 PM @Cis Cons Pvt, Ltd., ★ KP Nagar, Plot No:39, Near Stella College, VJA. ✆ 0866 - 2493399.

Leading Cosmotic Clinic Require Good Looking Female Manager & Pro M/F Receptionist, Therapist. Attractive Salary Freshers also Apply. ✆ 97040 42555.

Wanted: ABM's (Male Candidates) to work at Machilipatnam. Having Only Degree with Good Communication Skills. ✆ 72077 71855, 81213 20891.

Wanted Fresh Graduates Male Below 25. Fluent in English for Post of Medical Rep: Salary+Allowances 18000/-. Venue on 02-09-2017. 10AM to 1PM At Hotel Central Inn, Beside Naaz Theatre, Station Road, Guntur. ✆ 92464 21550, 98490 91550

Walk-in- Interviews/ Faculty. Branches: Mechanical, Civil. Cont: 90107 00081, 82. Diviseema Polytechnic, Avanigadda, Krishna Dist.

Software (Java/.net/ Robotics) B.Pharmacy/ M.Pharmacy/ SAP Security/ Accountant/ EEE/ ECE/ Mech/ Delivery Boys. ✆ 0866 - 6641333.

'VETA' Spoken English Institute, VJA. Wanted Receptionist & Counselor, Further Details Pl. Call: 77026 00114, 93934 11110.

AADHAR Enrollment Work: Required Qulified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

Career Opportunity in FA Capital. Team Leaders-2 Nos. Qly: Degree with 3 Yrs. Exp in Calling Industry. ✆ 89777 50666.

Teachers for Primary EM Maths, Tel, Computer Teacher. Jack Nelle School, Bypass Road, Nidamanuru, VJA. Interviews: 9 AM to 11 AM Only.

WANTED AREAWISE Dealers for Indian Govt. Technology Product in Krishna, Guntur Districts. Accured Income. 98663 86402.

Wanted Lady Experience Teachers to Teach Highiar Classes All Subjects. Add: Nyzamgate, Winchipet, VJA-1 ✆ 80196 67999.

నందిగామలో జాబ్‌చేయుటకు 10th, ఇంటర్, ITI, డిగ్రీ పాస్/ ఫెయిల్ 17 to 28 సం॥లోపు గల యువకులు కావలెను. ఎటువంటి ఫీజు ఉండదు. ✆ 77024 84741.

విఘ్నేష్ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ హాస్పటల్‌కి B.Com/ M.Com అర్హత కలిగిన రిసెప్షన్ ఇన్‌ఛార్జ్ మరియు పార్ట్‌టైమ్ అకౌంటెంట్ కావలెను. ✆ 0866 - 6631234.

VJA లోని లోన్స్ & భీమా బెస్ట్ MNCకి పర్మినెంట్ & పార్ట్‌టైం ఎంప్లాయీస్ M/F కావలెను. Q: ఇంటర్ to డిగ్రీ, వ: 23 to 36, Sal: 5K to 18K, ESI, PF. ✆ 80745 99880.

కారుయొక్క మైనర్‌రిపేర్లు (బంపర్లు, డోర్లు మొ॥) చేయగల యువకుడు కావలెను. సంప్ర: శరత్ ట్రావెల్స్, అశోక్‌నగర్, విజయవాడ-7. ✆ 0866- 2554501, 2554502.

ప్రముఖ టెలికాం సంస్థ నందు పనిచేయుటకు టలీకాలర్స్ (F) కావలెను. Full Time/ Part Time. నియర్ శారద కాలజీ, సత్యనారాయణపురం. ✆ 97014 84878.

ప్రముఖ టెలికాం సంస్థ నందు పనిచేయుటకు లేడి టెలీకాలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Opp: SBI గాంధీనగర్. ✆ 93935 35444, 80997 77577.

రిటైర్డ్ అధికారులు, అనధికారులు ఎవరైనా స్త్రీ/ పురుషులు నెలకు 30 వేలు నుండి 1 1/2 లక్షలు మీరు ఇంటి వద్దనే ఉండి సంపాదించుకోవచ్చును. ✆ 93908 94324.

శ్రీరామ్ ఫైనాన్షియల్ ప్రొడక్ట్స్ సొల్యూషన్స్ ప్రై.లి. మైలవరం బ్రాంచినందు పనిచేయుటకు బ్రాంచి మేనేజరు కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ, వయస్సు: 35 సం॥ల లోపు, ఏదైనా ఇన్సూరెన్స్ రంగం, ఇతర ఫైనాన్స్ సంస్థలలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 98498 24080, 90100 71818.

ఆఫీసు, గోడౌన్‌నందు పనిచేయుటకు హెల్పరు, గూడ్సు ఆటో డ్రైవరు కావలెను. (బ్యాడ్జీ కలిగిన) గిరివీధి, 23-7-12, SN పురం. ✆ 98483 61888, 88855 47346.

ప్రముఖ ఇంటీరియర్ షోరూంలో పనిచేయుటకు కనీసం 2 సం॥ అనుభవం గల డిటిపి, ఫోటోషాపి ఆపరేటర్స్ కావలెను. సంప్ర: ఘర్ సన్‌సార్, రాజగోపాలచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-2. ఫోన్స్: 2572640, 98492 35980.

ప్రముఖ బ్యాంకింగ్ సెక్టార్‌లో నందిగామ, జగ్గయ్యపేట, IBM, VJA, నూజివీడు, గన్నవరంలో బ్యాంక్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly: డిగ్రీ. Sal: 11,000/-, ఇంటర్వ్యూ: 31st Sep 10.00 AM. ✆ 93943 33445.

ఉచిత బ్యూటీషియన్ శిక్షణ (స్త్రీలకు మాత్రమే) మొత్తం 50 రకాల ఐటమ్స్‌పై శిక్షణ. సర్టిఫికేట్ ఇవ్వబడును. శిక్షణ తరువాత 10 వేలు ఆపై॥ సంపాదించుకోవచ్చు. ✆ 73820 42959.

విజయవాడలోని ప్రముఖ ఫ్లెక్సి ప్రింటింగ్ నందు పనిచేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్లు, హెల్పర్లు కావలెను. ✆ 98664 75751.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

Corporate కంపెనీలో పనిచేయుటకు Retired/ VRS/ Employees కావలెను. Sal + Incentives ఇవ్వబడును. ✆ 95023 67429, 83746 15666.

ప్రముఖ రిటైల్ ఫార్మసీ కొరకు విజయవాడ పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు ఫార్మసీ, మేనేజ్‌మెంట్‌లలో అనుభవం కలిగిన మరియు ఫ్రెషర్స్ కావలెను. ✆ 81878 96425, 82972 55502.

విజయవాడ పరిసర ప్రాంతాల్లో ప్రముఖ రిటైల్ ఫార్మసీ బ్రాంచీలలో క్లినిక్ ఏర్పాటు చేయాలనుకునేందుకు ఫుల్‌టైమ్ లేదా పార్ట్‌టైమ్ డాక్టర్లు కావలెను. ✆ 81878 96425, 82972 55502.

పటమట TATA SKY ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లేడి టెలీకాలర్స్, మా॥ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్స్. సంప్ర: 0866 - 6667772.

నెం.1 టెలికాం కంపెనీ Airtelలో Sim సేల్స్ ప్రమోటర్స్ కావలెను. జీతం: 10K. Q: 10th, ఇంటర్, డిగ్రీ. (4G స్మార్ట్ ఫోన్ తప్పనిసరి) VJA. ✆ 99080 11219, 99891 16608.

TOURS & TRAVELS

కావేరిపుష్కరాలు, శ్రీరంగం, మైసూర్, శృంగేరి, గోకర్ణం, మూకాంబిక 7 రో॥ 7200/- 10-9 & 15-9 ★ కాశిమినిటూర్, కాశి, ప్రయాగ. 3రో॥ వ॥ భో॥ 3000/- sep-4 సత్యసాయి సేవాసమాజ్ 7674806567

కావేరి పుష్కర యాత్ర ది.20/9/17, 4రో॥ 12 క్షే॥ A.C బస్సు 4,500/- N/A.C బస్సు 3,500/- రూ. 1 పూ॥భో॥, 2 పూ॥ టిఫిన్ (కాణిపాకం, శ్రీరంగం, చిదంబరం మొ॥) ✆ 94917 28869.

రేపటి నుంచి స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాల్ని సెప్టెంబరు ఒకటి నుంచి 15వ తేదీ వరకు నిర్వహించటానికి రంగం సిద్ధం చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి కార్యలయం ద్వారా అమలయ్యే ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను ఇన్‌ఛార్జి.ఎస్ ఎస్‌ఏ కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి సలార్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎమ్మీవో కార్యాలయాలకు ఈ-మెయిల్ ద్వారా ఆదేశాలు వెళ్లాయి. మండలాలకు కరపత్రాలు రావాల్సి ఉంది. ఏ రోజు ఏ కార్యక్రమం నిర్వహించాలనేదీ మెయిల్ సమాచారంలో పేర్కొన్నారు. ఈ సమాచారం ఉపాధ్యాయ సంఘాల వాట్సాప్ గ్రూపుల్లో అందుబాటులో ఉంది. జిల్లా ఎస్ఎస్ఏ కార్యక్రమాన్ని పర్యవేక్షించటానికి గురువారం బృందాల్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని ఎస్ఎస్ఏ వర్గాలు తెలిపాయి.

1న హరిత జీవన విధానంపై అవగాహన సదస్సు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: విజయవాడలోని దుర్గామల్లేశ్వర మహిళా డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ ఒకటో తేదీ సాయంత్రం 4 గంటలకు 'నిత్య జీవితంలో హరిత జీవన విధానం' అంశంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ధ్యానహిత ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకురాలు, ఏపీఎస్ ఎస్‌డీసీ ప్రిన్సిపల్ కన్సల్టెంట్ డాక్టర్ ఎన్.శైలజ తెలిపారు. రసాయన వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవటానికి గో-ఆధారిత వ్యవసాయం వైపు మళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రసాయనాలతో వ్యవసాయం ద్వారా గ్రీన్ హౌస్ ఉద్గారాలు విడుదలయి భూఉపరితలంతో పాటు భూగర్భజలం, నేల, నీరు, గాలి కలుషితం అవుతూ మానవ మనుగడుకే ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. గోవు పాలు, గో ఆధారిత ఉత్పత్తులతో పోషకాలతోపాటు సాత్విక గుణాలు అలవడుతాయన్నారు. సమావేశంలో ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ సాహితీ పాల్గొని పలు విషయాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

కేసులు.. జరిమానాలు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాలను అరికట్టడమే కాకుండా ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలకు ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకూ నిర్వహించిన తనిఖీల్లో 468 కేసుల నమోదు చేసి రూ. 92,600 జరిమానా విధించారు. కేసుల వివరాలు..

వివరం	కేసుల సంఖ్య	జరిమానా (రూపాయల్లో)
అధికలోడు	65	10,500
అధికవేగం	6	1,400
త్రిబుల్‌రైడింగ్	37	7,000
పత్రాలులేనివి	38	8,700
శిరస్త్రాణం	18	1,900
సీటుబెల్టు	3	500
మద్యసేవనం	49	24,500
ఇతరత్రా	238	38.810

దళారులను నమ్మి మోసపోవద్దు: ఎంపీ

భాస్కరపురం (మచిలీపట్నం) న్యూస్‌టుడే: బతుకు తెరువు కోసం విదేశాలకు వెళ్లే ఉద్యోగులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఎంపీ కొనకళ్ల నారాయణరావు సూచించారు. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థ ద్వారానే విదేశాల్లో ఉద్యోగాల్లో చేరాలని కోరారు. పట్టణానికి చెందిన బాధితుడిని సౌదీ నుంచి రప్పించేందుకు ఎంపీ కృషి చేశారు. ఈ సందర్భంగా బుధవారం మచిలీపట్నంలో బాధిత కుటుంబసభ్యులు ఎంపీని కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా బాధితులు తాము పడిన కష్టాల గురించి ఇలా వివరించారు.

పట్టణానికి చెందిన ఎస్.కె. హుస్సేన్,ఎండీ రవూఫ్‌లు టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి పట్టణంలోని ఓ దళారి ముంబాయికి చెందిన మరో వ్యక్తితో కలిసి సౌదీకి వారిని పంపారు. అక్కడికి వెళ్లిన తర్వాత వారి నుంచి పాస్‌పోర్టులు లాక్కుని జనసంచారం లేని ప్రాంతంలో పశువులు కాపరులుగా నియమించారని బాధితుల్లో ఒకరైన రవూఫ్ తెలిపారు. ఇదేమిటని అడిగినందుకు తిండి లేకుండా చిత్రహింసలకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇది భరించలేక నెల రోజులకు హుస్సేన్ తప్పించుకుని సౌదీ నుంచి పోలీసుల సహాయంతో భారతదేశానికి తిరిగి వచ్చాడు. ఎండీ. రవూఫ్ మాత్రం నాలుగు నెలలుగా అక్కడే చిక్కుకుపోయాడు. ఈ విషయాన్ని అతని కుటుంబసభ్యులు, పలువురు మైనార్టీ నాయకులు ఎంపీని కలిసి తమ కుటుంబసభ్యుడిని తిరిగి స్వదేశం రప్పించాల్సిందిగా వేడుకున్నారు. స్పందించిన ఎంపీ వెంటనే హుటాహుటిన విదేశాంగశాఖా మంత్రి సుష్మస్వరాజ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. ఆమె కారకులైన వారిని శిక్షించి, సంబంధిత ఏజెన్సీని, అతని ఇంటిని మూసి వేయించారు. విదేశాంగ శాఖ ద్వారా సౌదీలోని విదేశీవ్యవహారాల శాఖతో చర్చలు జరిపిన రోజుల వ్యవధి లోనే రవూఫ్‌ను స్వదేశానికి పంపించారు. దళారులు తమని సౌదీ శేర్‌కు ఒక్కొక్కరిని యాభైవేలకు అమ్మేశారని, అతనికి లక్ష రూపాయలు చెల్లిస్తే గానీ తమని వదల్లేదని తెలిపాడు. తాను స్వదేశం తిరిగి రావడానికి కృషి చేసిన ఎంపీని బుధవారం ఆయన స్వగృహంలో దుశ్శాలువతో,పూలమాలలు వేసి సన్మానించారు. కుటుంసభ్యులతో పాటుగా రవూఫ్ పలువురు మైనార్టీ నాయకులు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ప్రసంగించారు. రాష్ట్ర తెదేపా నాయకుడు కొనకళ్ల బుల్లయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్‌పాషా, కోఆప్షన్ సభ్యుడు బాషు, మైనార్టీ నాయకులు అమీర్,ఆరిఫ్,తెదేపా నాయకులు భాగ్యారావు,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ కొనకళ్ల నారాయణరావును సన్మానిస్తున్న రవూఫ్

నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

బీచ్‌లో ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: వినాయకుని నిమజ్జనం సందర్భంగా భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి సూచించారు. మంగినపూడి బీచ్‌ను బుధవారం సందర్శించిన ఆయన నిమజ్జనం నిమిత్తం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తుల రక్షణ, ట్రాఫిక్ నియంత్రణలను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ హెచ్చరించారు. నిమజ్జనానికి వెళ్లేందుకు, తిరిగి వచ్చేందుకు వేర్వేరుగా మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు గుర్తించేందుకు వీలుగా సైన్‌బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. స్థానికులైన 25 మంది యువకులను కమ్యూనిటీ పోలీసింగ్ అధికారులుగా (సీపీవో) నియమించి వారి సేవలను వినియోగించుకుంటున్నామనీ, ప్రజా భాగస్వామ్యంతో చేసే పనులు విజయవంతం అవుతాయన్నారు. భక్తుల సౌకర్యార్థం విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసినట్లు రూరల్ సీఐ నరసింహమూర్తి ఎస్పీకి తెలిపారు. సందర్శకులు స్నానాలు చేసే ప్రాంతంలో నిమజ్జనం చేయడం వల్ల తదనంతరం ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. గజ ఈతగాళ్లను నియమించామనీ, ప్రమాదాలకు ఆస్కారంగా ఉండే ప్రాంతాలను గుర్తించి వాటివైపు భక్తులను అనుమతించకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బీచ్‌లో చేసిన ఏర్పాట్ల పట్ల ఎస్పీ సంతృప్తిని వ్యక్తం చేస్తూ కొన్ని సూచనలు చేశారు. బందరు ఇన్‌ఛార్జి డీఎస్పీ ఎస్‌కే హుస్సేన్, తాలూకా ఎస్సైలు మధుసూధనరావు, శ్రీనివాస్‌లు ఎస్పీ వెంట ఉన్నారు.

వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న బాధితుడు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేటలో వడ్డీవ్యాపారుల వేధింపులు తాళలేక పలగాని జగపతి (50) అనే వ్యక్తి ఆత్మహత్యకు యత్నించారు. బాధితుని కుటుంబసభ్యుల కథనం ప్రకారం వ్యవసాయంపై ఆధారపడిన జగపతి విస్సన్నపేటకు చెందిన పలువురు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పు తీసుకున్నారు. వడ్డీలు పెరిగి, అప్పు మొత్తం పెరిగిపోవటంతో విస్సన్నపేట నుంచి జగపతి కుటుంబం హైదరాబాదు చేరుకుని అక్కడ ఉపాధి అవకాశాలు చూసుకున్నారు. ఈ నేపథ్యంలో జగపతి కుటుంబానికి విస్సన్నపేటలో ఉన్న స్థిరాస్తులను విక్రయించి, అప్పులు చెల్లించగా మిగిలిన మొత్తం నగదు తీసుకెళ్లేందుకు కొద్దిరోజుల క్రితం విస్సన్నపేట వచ్చారు. విస్సన్నపేట వచ్చిన అతనిని పలువురు వడ్డీ వ్యాపారులు తీవ్రంగా వేధింపులకు గురి చేయటంతో మంగళవారం మధ్యాహ్నం కొందరు పెద్దల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం చేయాలని కోరగా, వారు సదరు వ్యాపారులను కొద్దిరోజులు గడువు కోరారు. అయినా, మంగళవారం రాత్రి 8గంటల సమయంలో మరోసారి వడ్డీ వ్యాపారులు దుర్భాషలాడుతూ, వేధింపులకు గురి చేయటంతో జగపతి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. గుర్తించిన కుటుంబసభ్యులు నూజివీడు ప్రాంతీయ వైద్యశాలకు, మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న బాధితుని భార్య సులోచన అపస్మారకస్థితికి చేరుకోగా, ఆమెకు నూజివీడులో వైద్యసేవలందించి, అనంతరం విజయవాడ తీసుకెళ్లారు. అక్కడ చికిత్స చేస్తున్న వైద్యులు జగపతి జేబులో ఉన్న లేఖను గుర్తించారు. విజయవాడకు చెందిన పోలీసులు తమను విచారించి జగపతి వద్ద ఉన్న లేఖను స్వాధీనం చేసుకున్నారని బాధితుని బంధువు పలగాని జగన్నాథం 'న్యూస్‌టుడే'కి తెలిపారు. విజయవాడ పోలీసుల విచారణ అనంతరం విస్సన్నపేట పోలీసులు కూడా వచ్చి మరోసారి విచారించినట్లు ఆయన తెలిపారు. ఈ లేఖలో తనను ఎవరెవరు వేధింపులకు గురి చేశారన్న విషయాన్ని బాధితుడు రాసి, తన మరణానికి వారే కారణంగా పేర్కొన్నారని పోలీసులు తెలిపారు.

O/o ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ,
కృష్ణాజిల్లా, విజయవాడ వారి కార్యాలయము, ఫోన్ నెంబర్ : 0866-2493197

ఆర్.సి. నెం. 482/A4/2017 **టెండర్ ప్రకటన** తేది: 30–8–2017

కృష్ణాజిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ద్వారా 2017-2018 ఆర్థిక సంవత్సరం నందు పథక సంచాలకులు మరియు శిశు అభివృద్ధి పథక అధికారిణుల ఉపయోగార్థం 1+13 మొత్తం 14 అద్దె కార్లు సమకూర్చుకొనుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గలవారు పథక సంచాలకులు, జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, విజయవాడ వారి పేరు మీద విజయవాడలో చెల్లుబాటు అగునట్లు డిమాండ్ డ్రాఫ్ట్ / బ్యాంకర్స్ చెక్ ద్వారా 1000 (అక్షరాల ఒక వెయ్యి రూపాయలు మాత్రమే) చెల్లించి 31-08-2017 ఉదయం గం. 10.30 నిమిషాల నుండి 07-09-2017 సాయంత్రం 5.00 గంటల వరకు టెండర్ ఫారాలు పొందగలరు. సదరు పూర్తి చేసిన టెండర్లు పథక సంచాలకుల వారి కార్యాలయంనకు సమర్పించుటకు చివరి తేది: 08-09-2017 మధ్యాహ్నం 03.00 గంటలు. టెండర్లు అదే రోజు అనగా ది. 08-09-2017 సాయంత్రం 05.00 గంటలకు కృష్ణాజిల్లా, విజయవాడలోని జాయింట్ కలెక్టరు వారి క్యాంపు కార్యాలయము నందు తెరవబడును.

సం/- ప్రాజెక్ట్ డైరెక్టర్
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, కృష్ణాజిల్లా, విజయవాడ

జాయింట్ కలెక్టర్
ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, కృష్ణాజిల్లా

ఆటోలపై ప్రత్యేక తనిఖీలు

28 ఆటోలు స్వాధీనం

మధురానగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: విజయవాడ నగరంలో నిబంధనలను ఉల్లంఘించి అధికలోడుతో వెళుతున్న ఆటోలపై రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేసారు. నగర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలను ఉల్లంఘించిన 28 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. 127 మంది ఆటోడ్రైవర్లకు ఇ-చలానాలు, 171 మంది ఆటోడ్రైవర్లకు ఈ-నోటీసులు జారీ చేశారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా ఎవరైనా ఆటోనడిపితే సదరు ఆటో యజమానిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఓవర్ లోడ్ చేసే ఆటోడ్రైవర్ల లైసెన్సులు రద్దు చేస్తామని పోలీసు, రవాణాశాఖ అధికారులు హెచ్చరించారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 92, రిటైల్ ధర - 107, చికెన్ విత్ స్కిన్ -150, చికెన్ స్కిన్‌లెస్ - 177
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 99, 107, 118 చికెన్ విత్ స్కిన్- 190, చికెన్ స్కిన్‌లెస్- 200

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ సూత్రధారి అరెస్టు

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం దర్గా స్థలాల్లో నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ సూత్రధారి రామకృష్ణారెడ్డిని భవానీపురం స్టేషన్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. కొన్ని రోజుల క్రితం టాస్క్‌ఫోర్స్, పోలీసులు సంయుక్తంగా తయారీ కేంద్రంపై దాడి చేసి ఇంజిన్ ఆయిల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి రామకృష్ణారెడ్డి పరారీలో ఉన్నాడు. అతడిపై నిఘా ఉంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


సహకార కేంద్ర బ్యాంకుల్లో

మైక్రో ఏటీఎంలు ప్రారంభం



సహకార బ్యాంకుల సిబ్బందికి మైక్రో ఏటీఎంలు అందిస్తున్న ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు చిత్రంలో నాబార్డ్ జీఎం రఘుపతి, ఆప్కాబ్ ఎండీ తులసీప్రసాద్ తదితరులు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందించేందుకు రాష్ట్రంలోనే తొలిసారిగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో మైక్రో ఏటీఎంలను ప్రారంభిస్తున్నట్లు ఆప్కాబ్ ఛైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మహాత్మాగాంధీ రోడ్డులోని కేడీసీసీ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో నాబార్డ్ జనరల్ మేనేజర్ రఘుపతి, ఆప్కాబ్ ఎండీ తులసీ ప్రసాద్‌లతో కలసి జిల్లాలోని 50 సహకార సంఘాలకు మైక్రో ఏటీఎంలను పంపిణీ చేశారు. వీటితో పాటు జిల్లాలోని అన్ని సహకార సంఘాలకు సరఫరా చేస్తామని వివరించారు. మైక్రో ఏటీఎం ద్వారా రోజుకు రూ. 50వేల వరకు నగదు పంపిణీకి అవకాశం ఉందని ఒక్కో ఖాతాకు రూ. 5వేలు పరిమితి విధించినట్లు తెలిపారు. నాబార్డ్ జీఎం రఘుపతి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సౌకర్యం మెరుగుపరిచే కార్యక్రమంలో భాగంగా మైక్రో ఏటీఎంలు అందజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలు జరిపేందుకు కృషి చేయాలని కోరారు. ఆప్కాబ్ ఎండీ తులసీప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా జిల్లా మైక్రో ఏటీఎంలు వాడకంలో కృష్ణా జిల్లా ముందుందని తెలిపారు. కార్యక్రమంలో ఆప్కాబ్ జీఎం వి. భానుప్రసాద్, కృష్ణా జిల్లా సహకారబ్యాంకు డీజీఎం ఎన్. రంగబాబు, ఏజీఎం ప్రభ తదితరులున్నారు.



బాలబాలికలు, మహిళల్లో పోషక లోపాలెక్కువ



రేపటి నుంచి పోషకాహార వారోత్సవాలు

1 నుంచి జిల్లాలో బాలామృతం పంపిణీ

దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్.., తిండి కల్గితే కండ కలదోయ్..కండ కల్గినవాడే మనిషోయ్.. అంటూ దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటూ సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు శతాబ్దం కిందట చెప్పిన మాటలవి. ఆయన మాటలు అక్షర సత్యం. అందుకే ప్రభుత్వాలు కూడా ఆరోగ్యవంతమైన సమాజం కోసం పలు పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రజలకు పోషకాహారం అందిస్తోంది. ప్రత్యేకించి మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. ఏటా రూ.వేల కోట్లు ఆరోగ్యం, పోషకాహారానికి వ్యయం చేస్తోంది.

పోషకం ఉంటే.. ఆరోగ్యం మన వెంటే!



గంపలగూడెం, న్యూస్‌టుడే

నేటి తరం ప్రజలు యాంత్రిక జీవనం గడుపుతున్నారు. ప్రతి రోజూ తీరిక లేని పనులు, ఒత్తిడితో సతమతమవుతున్నారు. ఆరోగ్యానికి అవసరమైన సమతుల పోషకాహారంపై దృష్టి సారించడంలేదు. ఆకలి బాధను తీర్చుకునేందుకు ఫాస్ట్ ఫుడ్స్‌తో కడుపు నింపుకొంటూ అనారోగ్యాలను ఆహ్వానిస్తున్నారు. ఆహార నియమాలతో ఆరోగ్యంగా ఉండొచ్చునని వైద్యులు చెబుతున్నా ప్రజలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒకప్పుడు నగరాలకు, పట్టణాలకు పరిమితమైన ఫాస్ట్‌ఫుడ్స్ ఇప్పుడు పల్లెల్లో మకాం వేస్తున్నాయి. ఇంటి వద్ద లభించే ఆకు, కాయగూరలు వంటి పోషకాలను పక్కన పడేసి ఫాస్ట్‌ఫుడ్స్ వైపు పరుగులు తీస్తున్నారు. క్రమేణా గ్రామీణ ప్రజలు పోషకాహార లోపంతో ఆస్పత్రులకు చేరుతున్నారు.

జిల్లాలో

- ఐసీడీఎస్ ప్రాజెక్టులు: 21
- అంగన్‌వాడీ కేంద్రాలు: 3812
- ఆరేళ్లలోపు చిన్నారులు: 2,59,183
- లబ్ధిపొందుతున్న చిన్నారులు: 2,27,306
- 7 నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లలు: 1,08,549
- మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు: 1,18,757
- లబ్ధి పొందుతున్న బాలింతలు, గర్భిణులు: 54,630

రేపటి నుంచి వారోత్సవాలు

ఆరోగ్యవంతులైన ప్రజలు ఉంటేనే ఆ దేశం అభివృద్ధి చెందుతుంది. ప్రతిరోజు సమతుల ఆహారం అందితేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. పోషక విలువలు ఉన్న ఆహారానికి దూరమైతే అనారోగ్యానికి చేరువైనట్లే. పోషకాహారం లోపిస్తే ప్రజల జీవన ప్రమాణాలు క్షీణిస్తాయి. అందుకే ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్, ఆరోగ్యశాఖలు కీలకంగా ఉన్నాయి. పోషకాహారం అందించే బాధ్యతను స్త్రీ, శిశు సంక్షేమ శాఖ భుజాన వేసుకున్నాక ప్రజల్లో చైతన్యం వచ్చిందనే చెప్పాలి. ఇందుకు అంగన్‌వాడీ కేంద్రాలు వేదికలయ్యాయి. కేంద్రాల ద్వారా పిల్లలకు, మహిళలకు ప్రభుత్వం అందిస్తోన్న పోషకాహారంపై విస్తృత ప్రచారమైంది. ఏటా సెప్టెంబరు ఒకటి నుంచి పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఆరోగ్య, ఐసీడీఎస్ అధికారులు సంయుక్తంగా ఉత్సవాలు నిర్వహిస్తారు.

గోరుముద్దలతో లబ్ధి

2014 వరకు అతి తీవ్ర లోప పోషణ ఉన్న చిన్నారులను అదనపు పోషకాహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. గతేడాది వరకు ఇలాంటి చిన్నారులు 5780 మంది వరకు ఉన్నారు. గోరుముద్దలు పథకం ఆరంభించి సదరు చిన్నారులకు కేంద్రాల ద్వారా అదనపు పోషకాహారం అందించగా 5112 మంది వృద్ధి చెందారు. పలు అనారోగ్య కారణాలతో మరో 668 మంది చిన్నారులు పూర్తిగా వృద్ధి చెందలేదు. ఈ ఏడాది నిర్వహించిన సర్వేలో 4968 మంది చిన్నారులు వయసుకు తగిన బరువు లేరని గుర్తించారు. సదరు చిన్నారులను కూడా గోరుముద్దలు పథకంలో బరువు పెరిగేలా చేయనున్నారు. ఇక జిల్లాలో బడిబయట ఉన్న కిశోర బాలికలు 9491 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరిలో 5821 మందికి రక్త పరీక్ష చేయగా 277 మంది బాలికలు రక్తహీనత ఉన్నట్లు గుర్తించారు. జిల్లాలో 368 మంది గర్భిణులు అతి తీవ్ర సమస్యతో (హైరిస్క్) ఉన్నట్లు గుర్తించారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, మహిళలకు రోజూ పోషకాహారం అందిస్తోంది. చిన్నారులకు 7 నెలల నుంచి 3 ఏళ్ల వరకు వారానికి 2 కోడిగుడ్లు, 3 నుంచి 5 ఏళ్ల వయసు వరకు వారానికి 4 కోడిగుడ్లు, పోషకాహారం అందిస్తోంది. బాలింతలు, గర్భిణులకు వారానికి 4 కోడిగుడ్లు, పాలు, పోషకాహారం అందిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేస్తున్న అన్న అమృతహస్తం పథకాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకుంటున్నారు. కేంద్రాల్లో అందిస్తోన్న పాలు, కోడిగుడ్డు, పోషకాహారంతో వారిలో రక్తహీనత, అతి తీవ్ర సమస్యలు తగ్గాయి. గోరుముద్దలు పథకంతో చిన్నారుల్లో లోప పోషణ సమస్య పరిష్కరిస్తున్నారు. జిల్లాలో 1,08,549 మంది చిన్నారులకు సెప్టెంబరు ఒకటి నుంచి బాలామృతం పంపిణీ పునఃప్రారంభించనున్నారు.

గర్భిణులు సమతుల పోషకాహారం తీసుకోవాలి



గర్భిణులు కచ్చితంగా రోజూ సమతుల పోషకాహారం తీసుకోవాలి. 250 నుంచి 500 గ్రాముల వరకు అదనంగా ఆహారం పొందాలి. పీహెచ్‌సీ, ఉప కేంద్రాల్లో తరచూ ఆరోగ్య పరీక్షలు చేస్తున్నాం. గర్భవతులు, బాలింతలు, ఎదిగే దశలో ఉన్న పిల్లలు ఐరన్ అధికంగా లభించే ఆహారం తీసుకోవాలి. ఆస్పత్రికి వచ్చే రోగుల్లో కొందరికి పోషకాహారం లోపం కన్పిస్తోంది. ప్రతిరోజు ఒక కోడిగుడ్డు, 200 ఎం.ఎల్. పాలు, ఒక పండు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. ఐరన్ ఎక్కువగా ఉన్న ఆకుకూరలు, క్యారెట్, బీట్‌రూట్, పండ్లు, పాలు, మాంసాహారంలోని లివర్ తీసుకుంటే మనిషి శరీరానికి అవసరమైన పోషకాహారం లభిస్తుంది.

–డాక్టర్ యు.పద్మజ, గంపలగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి

చిరు ధాన్యాల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ



రాష్ట్ర ప్రభుత్వం గతేడాది న్యూట్రిషన్ మిషన్ ప్రారంభించింది. ప్రజల్లో పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు నూతన పద్ధతులు అవలంభిస్తాం. ఈ ఏడాది నిర్వహించే వారోత్సవాల్లో చిరుధాన్యాలైన సజ్జలు, రాగులు, కొర్రలు, జొన్నలు వినియోగంపై సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తాం. పునరుత్పత్తి సామర్థ్యం ఉన్న మహిళల్లో 50 శాతం మంది సరైన పోషకాహారం అందక రక్తహీనతతో బాధపడుతున్నారు. 49 శాతం పిల్లలకు తల్లిపాలు అందడం లేదు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సర్వేలో ప్రయివేటు ఆస్పత్రుల్లో సిజేరియన్ చేశాక తల్లిని, బిడ్డను వెంటనే వేరు చేస్తున్నారు. ఫలితంగా బిడ్డకు గంటలోపు ముర్రుపాలు అందక లోపపోషణ జరుగుతోంది. 25 అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా రాగిజావ, వేరుసెనగ ఉండలు లబ్ధిదారులకు పంపిణీ చేస్తాం. ఫలితాలను విశ్లేషించి అన్ని కేంద్రాల్లో అమలు చేస్తాం. జిల్లాలోని 19 ప్రాజెక్టుల్లో ఆహార జ్యోతి కార్యక్రమంపై అవగాహన సదస్సులు, చిరుధాన్యాల ప్రదర్శనలు పూర్తిచేశాం.

– కృష్ణకుమారి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ

రోజూ తీసుకోవాల్సిన ఆహారం

బాలబాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు రోజు వారీగా తీసుకోవాల్సిన ధాన్యం, పప్పులు, దుంపలు, పండ్లు, ఆకు, కాయకూరలు, నూనెలు, చక్కెర, పాలు తదితర ఆహార పదార్థాల పరిమాణాలను పోషకాహార నిపుణులు ఇలా వెల్లడించారు.

ఆహార పదార్థం (గ్రాముల్లో)	బాలురు	బాలికలు
బియ్యం, గోధుమలు, రాగులు, సజ్జలు	420	300
పెసలు, కందులు, మినుములు, శనగలు	60	60
పాలు, పాల ఉత్పత్తులు	500	500
ఆలు, చామ, క్యారెట్, కంద, చిలగడ దుంపలు	100	100
ఆకు కూరలు	100	100
కాయకూరలు	100	100
పండ్లు	100	100
చక్కెర, బెల్లం	35	35
నూనె	25	25

13 నుంచి 15 ఏళ్ల వయసున్న బాలికలకు రోజుకు సిఫార్సు చేసిన ఆహారం సరాసరి 2060 కిలో క్యాలరీలు ఉండగా మన రాష్ట్రంలో కేవలం 1530 కిలో క్యాలరీల మాత్రమే తీసుకుంటున్నారు.

మాంసకృత్తుల పరిమాణం రోజుకు 65 గ్రాములైతే 37 గ్రాములే తీసుకుంటున్నారు. 16–17 ఏళ్ల బాలికలు కూడా సిఫార్సు కంటే తక్కువే తీసుకుంటున్నారు.

బాలలు, మహిళల్లో అధికం

పోషకాహార సమస్యలు ఎక్కువగా బాలికలు, మహిళల్లో, చిన్న పిల్లల్లో కన్పిస్తుంటాయి. పోషణ లోపం ఉంటే తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యే ప్రమాదముంది. దీని పర్యవసానాలు ఇలా ఉంటాయి.

- ❖ మాతా, శిశు మరణాలు జరగొచ్చు.
- ❖ గర్భస్రావం జరిగే ప్రమాదం ఉంది.
- ❖ నెలలు నిండక ముందే ప్రసవం రావచ్చు.
- ❖ మహిళల్లో అధిక రక్తస్రావం జరిగి రక్తహీనతకు గురికావచ్చు.
- ❖ సమతుల పోషకాహారం అందక ప్రసవం కష్టం కావచ్చు.
- ❖ కడుపులో బిడ్డకు సరైన పోషకాహారం అందకపోతే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మను ఇవ్వకపోవచ్చు.
- ❖ పుట్టిన పిల్లల్లో శారీరక, మానసిక వికాసం లోపించవచ్చు.
- ❖ తక్కువ బరువుతో జన్మించడం, ఎముకలు పలచబడటం ఉంటుంది.
- ❖ పిల్లల్లో వయసుకు తగిన ఎదుగుదల లోపిస్తుంది.
- ❖ మెదడు, అంధత్వం, గాయిటర్ సమస్యలు, త్వరగా అనారోగ్యానికి గురవుతారు.

రోజువారీ ఆహారంలో ఉండాల్సిన పోషకాల తీరిది

- 10 నుంచి 25 శాతం ప్రోటీన్లు
- 15 నుంచి 25శాతం కొవ్వు పదార్థాలు
- 45 నుంచి 60 శాతం పిండి పదార్థాలు





జానపదానికి నృత్యానుకరణ



పైసా వసూల్.. గీతానికి విద్యార్థినుల నాట్యం

స్వాగతోత్సవం.. ఉల్లాస తరంగం



విజయవాడలోని ఓ కళాశాల నూతన విద్యార్థినుల స్వాగతోత్సవంలో సీనియర్లు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

–ఈనాడు, విజయవాడ



విద్యార్థినుల కేరింతలు

దిగొచ్చిన ఎరువులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే

ఎరువుల ధరలు దిగొచ్చాయి. సాగు భారమై ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరట లభించింది. సాగు మొదలు పెట్టిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చే వరకు మూడు నుంచి నాలుగుసార్లు ఎరువులు వాడతారు. ప్రస్తుతం ధరలు తగ్గుముఖం పట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా దాదాపు 4.50 లక్షల మంది రైతులు వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగుచేస్తున్నారు. ఇందుకోసం ఏడాదికి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 2.80 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ, 2.76 లక్షల మెట్రిక్ టన్నుల పోటాష్ ఎరువులను వినియోగిస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారుల అంచనా. వీటిలో యూరియాకు గతంలో మంచి డిమాండ్ ఉండేది. దాంతో కొరత ఏర్పడటంతో పాటు నల్లబజారు ప్రభావంతో అధిక ధరలకు విక్రయించేవారు. దీన్ని పారిశ్రామిక అవసరాలకు వాడుకునేవారు. ప్రస్తుతం వేపపూత యూరియాగా మార్చి ప్రభుత్వం సరఫరా చేయటంతో అది పరిశ్రమలకు ఉపయోగపడకుండా పోయింది. యూరియా వాడకం జిల్లాలో గత మూడేళ్లలో



గణనీయంగా తగ్గుముఖం పట్టింది. 2014-15లో 1,96,720 మె.ట., 2015-16లో 1,92,358 మె.ట., 2016-17లో 1,45,256 మె.ట. మాత్రమే యూరియా వినియోగించారు. ప్రస్తుతం డీలర్లు ఎమ్మార్పీ కంటే బస్తాకు రూ.20 నుంచి రూ.45 వరకు తగ్గించి విక్రయిస్తున్నారు.

ఎరువుల ధరలు ఇలా..

ఎరువు	పాత ఎమ్మార్పీ	కొత్త ఎమ్మార్పీ
	(వివిధ కంపెనీల ధరలు.. రూ.లో)	
డీఏపీ	1140 నుంచి 1157	1076 నుంచి 1113.00
పొటాష్	577 నుంచి 603.50	571 నుంచి 580
28–28.0	1197	1122
14:35:14	1197	1122
10:26:26	1097 నుంచి 1134	1044 నుంచి 1081
యూరియా	295	298

రైతులకు మేలు



రైతులకు సాగు భారం కాకూడదు. ఎరువులు ధరలు తగ్గడం శుభదాయకం. రైతులు కూడా అనవసరంగా వినియోగించకుండా సాగు ఖర్చులు తగ్గించుకుంటే మేలు. యంత్ర పరికరాలు కూడా రైతులకు అందుబాటులోకి వచ్చేలా చేయాలి.

- చలసాని జగన్మోహన్‌రావు, తెలుగురైతు నాయకులు

తగ్గిన ధరలు వచ్చాయి..



వేపపూత యూరియా రావడంతో ఎటువంటి కొరతా లేదు. తగ్గిన ఎమ్మార్పీ ధరలతో స్టాకు అందుబాటులోకి వచ్చింది. రైతులు బస్తాపై ఉన్న ధరలను చూసుకుని కొనుగోలు చేసుకోవాలి. ధరలు తగ్గాయని ఎక్కువగా వినియోగించకుండా భూసార ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగించాలి.

- కె.విద్యాసాగర్, ఏవో, ముదినేపల్లి

కూలడానికి సిద్ధంగా..



కలిదిండి: కలిదిండి మండలం కోరుకొల్లు సీబీ కెనాల్‌పై వంతెన నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరైనా.. నీటిపారుదల శాఖ అధికారుల అనుమతి లేక నిర్మాణంలో తీవ్రం జాప్యమవుతోంది. ఈ వంతెన రోజురోజుకీ పతనమైపోతూ.. మృత్యురూపం దాల్చుతోంది. పోతుమర్రు నుంచి తాడినాడ వెళ్లే దారిలో డ్రెయిన్‌పై ఉన్న వంతెన రక్షణ గోడలు కూలిపోయాయి. గుర్వాయిపాలెం నుంచి మూలలంక వెళ్లే రహదారిలో సీబీ కాలువపై ఉన్న వంతెనకు ఒకవైపు అప్రోచ్ రోడ్డు భారీగా కోసుకుపోవడంతో వాహనదారులకు ప్రాణసంకటంగా మారింది.

కనీస నిర్వహణా కరవే



కైకలూరు: మండలంలో పలు డ్రెయిన్లు, కాలువలపై ఉన్న వంతెనలు శిథిలావస్థకు చేరుకున్నాయి.. బ్రిటీష్ కాలం నాటి వాటికి కూడా మరమ్మతులతో 'మమ' అనిపించేస్తున్నారు. కొత్తగా పదేళ్ల కిందట నిర్మించినవి సైతం బీటలు వారి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. కొల్లేరులంక గ్రామాలకు, శ్రీపెద్దింటి అమ్మ ఆలయానికి రాకపోకలు సాగించే ఏకైక మార్గంలో ఆలపాడు- జువ్వికనుమ డ్రెయిన్‌పై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. కనీస నిర్వహణ లేదు. ఇది ఎప్పుడు కూలుతుందోనని భయం భయంగా ప్రయాణిస్తున్నారు.

గోడలు కూలి.. కాలం చెల్లి..

ప్రమాద వారధులు

- భయపెడుతున్న బ్రిటీష్ కాలం వంతెనలు
- పునరుద్ధరణకు నోచని రక్షణ గోడలు
- శిథిలావస్థకు చేరినా మొదలు కాని పునర్నిర్మాణం

పరిశీలన

రక్షణ గోడలు వాలి.. దిగువ భాగం పెచ్చులు ఊడి.. ఏళ్లకిందట నిర్మించిన వంతెనలు కాలంచెల్లి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రమాద సంకేతాలు ఇస్తూనే ఉన్నాయి. ఏ క్షణం ఏ విపత్తు సంభవిస్తుందో.. ఎన్ని ప్రాణాలను బలి కొంటుందో.. ఏ వంతెన ఎంత మూల్యాన్ని బలికోరుతుందో.. తెలియని స్థితిలో భయం గుప్పెట్లో నిత్యం వేలమంది ప్రయాణం సాగిస్తున్నారు. చేపలు, రొయ్యల సాగుతో చౌడుబారిన భూముల్లో అత్యధిక వర్షాలు, వరదలొచ్చినపుడు భూగర్భ జలమట్టం భారీగా పెరుగుతుంది. ఫలితంగా శిథిల వంతెనలు కుప్పకూలే ప్రమాదముంది. ఎప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులతో మమ అనిపిస్తున్న బ్రిటీష్ కాలం నాటి వంతెనలు సైతం వీటిలో అధికంగానే ఉన్నాయి. ఏ క్షణం కూలి గ్రామాల మధ్య సంబంధాలను కూల్చేస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. రాకపోకలు స్తంభించడమే కాకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైనం విస్తుగొలుపుతోంది. పాలకులు, అధికార యంత్రాంగం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ఠగా నిలుస్తున్నాయి.

తెగనున్న అనుసంధానం



మండవల్లి: మండవల్లి మండలంలో పదేళ్లలో కేవలం రెండు వంతెనలు మాత్రమే నవీకరించారు. ఇంకా ఆరేడు వంతెనలు నిర్మించాల్సి ఉంది. ముఖ్యంగా లంక గ్రామాలకు తాగునీటిని అందిస్తున్న మోటూరు ఛానల్‌పై, మురుగును తరలించుకుపోయే పోల్‌రాజ్ డ్రెయిన్‌పై ఉన్నవి శిథిలావస్థకు చేరుకున్నాయి. మోటూరు ఛానల్‌పై నుచ్చుమిల్లి వద్ద, పసలపూడి, చింతలపూడి, పోల్‌రాజ్ డ్రెయిన్‌పై తక్కెళ్లపాడు, పుట్లచెరువు వంతెనలు శిథిలావస్థకు చేరుకోవడంతో పెచ్చులూడి పడుతున్నాయి. ఏలూరు, కైకలూరును కలుపుతున్న కాకతీయ నగర్ వంతెన రక్షణ గోడలు ధ్వంసమయ్యాయి.

కొన్నింటికి ప్రతిపాదనలు పంపించాం



కొన్ని వంతెనలకు ఇది వరకే ప్రతిపాదనలు పంపాం. అమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. పుల్లవ డ్రెయిన్‌పై గోపవరం వద్ద వంతెనకు రూ.కోటి, ఉప్పుటేరు నుంచి తాడినాడ వెళ్లే రోడ్డులో వంతెనకు రూ.5 కోట్లు, కొమ్మిలేరుపై పోతుమర్రు - తాడినాడ మధ్య వంతెనకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. త్వరలో జువ్వికనుమపై వంతెనకు పంపుతాం.

– ఎం.జేమ్స్, డీఈ, ఆర్‌అండ్‌బీ

శిథిలం.. భయం..భయం



కైకలూరు నుంచి కలిదిండి వెళ్లే రోడ్డులో పుల్లవ డ్రెయిన్‌పై వంతెన శిథిలావస్థలో ఉంది. ఈ రహదారి విస్తరణలో భాగంగా రూ.6 కోట్లతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. పుల్లవ డ్రెయిన్‌పై ఆటపాక- కలిదిండి రోడ్డులో అగ్రహారం వద్ద, పల్లెవాడ- రామవరం మార్గంలోని కాలిబాట వంతెన, కైకలూరు- కోరుకొల్లు దారిలో ఆచవరం వద్ద ఉన్న వంతెనలన్నీ కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ఎప్పుడు కూలిపోతుందో..



కోరుకొల్లు-ఆవకూరు సరిహద్దులో పెదలంక డ్రెయిన్‌పై వంతెన మరీ ప్రమాదకరంగా మారింది. పక్కనే రూ.కోట్లతో వంతెన నిర్మాణం చేపట్టారు. దీనికి అప్రోచ్ వ్యయం భారీగా పెరగడంతో నిర్మాణం పూర్తికావడంలేదు. కూలడానికి సిద్ధంగా ఉన్న పాత వంతెనపై నుంచే భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

అవస్థల వంతెనలు

ముదినేపల్లి: ముదినేపల్లి మండలంలో శ్రీహరిపురం వద్ద క్యాంప్‌బెల్ కాలువపై ఉన్న వంతెన దశాబ్దాల క్రితం నిర్మించారు. శిథిలావస్థకు చేరుకోవటంతో పాటు పిచ్చి మొక్కలు పెరిగి నేడో, రేపో కూలటానికి సిద్ధంగా ఉంది. భీమవరం, సింగరాయపాలెం, కలిదిండి, బంటుమిల్లి నుంచి నిత్యం వందల వాహనాలు ముదినేపల్లి, గుడివాడకు వెళ్లాలంటే ఇదే మార్గం. దేవపూడి, ఈడేపల్లి మధ్య పెదలంక డ్రైనేజీ వద్ద ఉన్న కాలిబాట వంతెన పరిస్థితీ ఇంతే. బొమ్మినంపాడు, ములకలపల్లి, అల్లూరు, ఈడేపల్లికి చెందినవారు దేవపూడి ప్రభుత్వ ఆసుపత్రికి, పీఏసీఎస్‌కు వెళ్లాలంటే ఈ వంతెనే దిక్కు. దేవపూడి, ప్రొద్దువాక, వణుదుర్రు నుంచి అల్లూరు ఉన్నత పాఠశాలకు వెళ్లాలన్నా ఇదే మార్గం. ప్రమాదాలు సంభవించకముందే వంతెనలు పునఃనిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రతిభ

Junior Inter

STUDY PLAN

Zoology

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

Tips to tap good score...

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

Send your feedback to
pratibhadesk@eenadu.net

For Tenth, Intermediate Study material please visit...
www.eenadupratibha.net

ఉద్యోగాలు Jobs

రైట్స్ లిమిటెడ్

గుడ్‌గావ్‌లోని రైట్స్ లిమిటెడ్ కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: ఇంజినీర్: మెకానికల్ - 8, ఎలక్ట్రికల్ - 13.

అర్హత: మెకానికల్/ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ప్రథమశ్రేణి మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 31 సంవత్సరాలకు మించకూడదు.

చివరి తేది: **21 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.rites.com**

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రతిభ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.

బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.

సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.

డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.

ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.

ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.

జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.

హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.

ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.

బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.

సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.

డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.

బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.

సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.

డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.

ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.

ii) దిగుమతుల సరళీకరణ.

iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

దూండీ గణపతి మండపంలో భక్తుల సందడి

ప్రత్యేక పూజలు చేసిన మంత్రి రాఘవరావు

సత్యనారాయణపురం, (విజయవాడ) న్యూస్‌టుడే: దూండీ గణేశుని మండపంలో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంలోనే అతిపెద్ద వినాయకుడి మట్టి ప్రతిమను దర్శించుకొనేందుకు భక్తులు బారులు తీరుతున్నారు. బుధవారం రాత్రి రాష్ట్ర మంత్రి శిద్దారాఘవరావు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రస్తుతకాలంలో ఎంతో అవసరమన్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకూడా అవసరమేనని దీనిని దృష్టిలోఉంచుకుని నిర్వాహకులు మట్టి గణపతిని చేయడం అభినందనీయమన్నారు. మంత్రి దంపతులను కమిటీ సభ్యులు రవి, ముక్తేశ్వరరావు, సుబ్బారావు, రాజేష్ తదితరులు సత్కరించారు. భక్తి శ్రద్ధలతో పూజలు...ఉదయం నిర్వహించిన గణపతి హోమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన మహిళ కోలాటనృత్యం ఆకట్టుకుంది.



సామూహిక పూజల్లో పాల్గొన్న మహిళలు



మహిళల కోలాటం



భక్తి పాటలు ఆలపిస్తూ...

నిబద్ధతతో పనిచేశారు

ఏఎస్పీ సాగర్ వీడ్కోలు సభలో ఎస్పీ త్రిపాఠి



బదిలీపై వెళ్తున్న సాగర్‌ను సత్కరించిన ఎస్పీ, ఏఎస్పీ, ఇతర అధికారులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమే అయినా పనిచేసే చోట చిత్తశుద్ధితో పనిచేసిన తృప్తి ఎక్కడకు వెళ్లినా తీపి జ్ఞాపకాలుగానే ఉంటాయని ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. జిల్లా ఏఎస్పీగా ఇటీవల వరకూ విధులు నిర్వహించిన బీడీవీ సాగర్ బదిలీపై వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగర్ జిల్లాలో ఏఎస్పీగా ఎంతో నిబద్ధతతో పనిచేశారంటూ ప్రశంసించారు. పై అధికారుల మన్ననలు పొందేలా సేవలందించారంటూ కితాబిచ్చారు. సోదర రాష్ట్రమైన తెలంగాణాలో కూడా ఇదే తరహాలో సేవలందించి మరిన్ని మన్ననలు పొందాలంటూ ఆకాంక్షించారు. ఎస్పీ త్రిపాఠి, ఏఎస్పీ సాయికృష్ణ దుశ్శాలువా, పూలమాలతో సాగర్‌ను సన్మానించి జ్ఞాపికను అందచేశారు. సాగర్ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాననీ, సిబ్బందికి ఏవిధంగా ఇబ్బంది పడకుండా బిల్లుల చెల్లింపు వంటి అంశాల్లో సత్వర చర్యలు చేపట్టానని, పరిపాలనా సిబ్బంది అందరూ చక్కని సహకారం అందిచారని చెప్పారు. తన స్థానంలో వచ్చిన సాయికృష్ణకు కూడా తగు సహకారం అందించాలని కోరారు. తొలుత సాయుధ బలగాలు ఇచ్చిన గౌరవవందనాన్ని సాగర్ స్వీకరించారు. అడిషనల్ ఎస్పీ ఏఆర్‌కే శేఖర్, డీఎస్పీలు రాజేంద్రబాబు, బి.నారాయణరావు, హుస్సేన్, పలువురు సిఐలు, ఎసైసలు వీడ్కోలు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హనుమాన్‌జంక్షన్ : ఎస్సీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుపడి ఉందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ జూపూడి ప్రభాకరరావు అన్నారు. కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొనేలా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. బుధవారం సాయంత్రం ఏలూరు నుంచి విజయవాడ వెళ్తున్న ఆయన మార్గమధ్యంలో హనుమాన్‌జంక్షన్‌లో కొద్దిసేపు ఆగారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బేతాళ శరత్‌బాబు, నాయకులు బొకినాల సాంబశివరావు, పండు నాగార్జున తదితరులు ఆయనకు స్వాగతం పలికారు.

శిష్ట కరణాలను ఓబీసీల్లో చేర్చాలి

కాళేశ్వరరావు మార్కెట్, న్యూస్‌టుడే: శిష్టకరణాలను ఓబీసీల్లో చేర్చాలంటూ ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. విజయవాడ పాత బస్తీలో కృష్ణా జిల్లా శిష్టకరణాల సంఘం ఓబీసీ సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గమ్మ ఉమా శంకర్ పట్నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ పట్నాయక్ మాట్లాడుతూ ఓబీసీల్లో చేర్చాలని ఇప్పటికే ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాలు అందించామని తెలిపారు. అక్టోబరు 15న విశాఖలో జరిగే ఆలిండియా ఓబీసీ సాధన గర్జనను విజయవంతం చేయాలని కోరారు.

నేడు చిట్టి చేతులు-చక్కని రాతలపై సమీక్ష

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: బందరు డివిజన్లోని 12 మండలాల్లో నిర్వహించిన చిట్టి చేతులు-చక్కని రాతలు కార్యక్రమంపై ఈ నెల 31న బందరు హైనీ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జి డీఈవో డి.దేవానందరెడ్డి సమీక్షించనున్నారు. ప్రాథమికస్థాయి విద్యార్థులకు నిర్వహించిన ఉత్తలేఖనం (డిక్టేషన్) ప్రతులతో అధికారులు, సిబ్బంది హాజరు కానున్నారు. ప్రతి మండలంలో ఈనెల 28, 29వ తేదీల్లో ఎమ్మీవోలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, పాఠశాల సముదయా ప్రధానోపాధ్యాయులు ఒకటి నుంచి ఐదు తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సామర్థ్యాల్ని కొలిచారు. తరగతి, సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను శాతాల్లో అంచనా వేశారు. ప్రతినెలా ఒకసారి ఈ విధంగా సామర్థ్యాలను అంచనా వేసి విద్యార్థుల్లో మార్పును గుర్తించనున్నారు. డివిజన్లవారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు.

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు 1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట

ఎన్నాళ్లకెన్నాళ్లకో..!

■ ఆపరేషన్ ముస్కాన్‌తో బాధిత కుటుంబాల్లో చిరునవ్వులు

■ తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

న్యూస్‌టుడే, విజయవాడ నేరవార్తలు

బిహార్ రాష్ట్రానికి చెందిన 13 ఏళ్ల బాలుడు.. ఊహ తెలియని వయస్సులో తప్పిపోయి విజయవాడకు చేరుకున్నాడు. ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీసులు అతడ్ని పట్టుకున్నారు. వేలిముద్రలతో ఆధార్ చిరునామా సంపాదించి తల్లిదండ్రులను పిలిపించి ఆ బాలుడ్ని అప్పగించారు. ఎన్నో ఏళ్లుగా కనిపించకుండా పోయిన కుమారుడు కనిపించటంతో ఆ తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు.

ఆపరేషన్ ముస్కాన్.. జులైలో విజయవాడ పోలీసులు నిర్వహించిన ఈ కార్యక్రమం వందలాది కుటుంబాల్లో వెలుగులు నింపింది. ఏటా జులైలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి వీధుల్లో తిరిగే బాలలను పట్టుకుని వారి తల్లిదండ్రులను గుర్తించే కార్యక్రమమిది. ఈ ఏడాది రెండుసార్లు విజయవాడ కమిషనరేట్‌లో నిర్వహించగా మొత్తం 205 బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు.



అనాథ బాల బాలికలతో ముచ్చటిస్తున్న సీపీ గౌతం సవాంగ్



దేశవ్యాప్త సమస్య: అనాథ బాలలు, బాల కార్మిక వ్యవస్థ ఒక సామాజిక సమస్య. తల్లిదండ్రుల నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన వారు, ఊహ తెలియని వయస్సులో తప్పిపోయిన బాలబాలికలు సరైన పర్యవేక్షణ లేక నేరస్థులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా మారే ప్రమాదం ఉంది. దీంతో మత్తు పదార్థాలకు అలవాటు పడి చిన్న వయస్సులోనే అనారోగ్య బాధలు కొని తెచ్చుకొనే ప్రమాదం ఉంది. దీంతో భావిభారతాన్ని సంరక్షించాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

చిత్తు కాగితాల సేకరణలో: ఇలా బయటకు వచ్చిన బాలలు చిత్తు కాగితాల సేకరణలో ఉండిపోతున్నారు. ఉదయం వేళల్లో రోడ్ల మీదుకు చేరి చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సామగ్రి సేకరించి వాటిని అమ్మి పొట్టపోసుకుంటున్నారు. రాత్రి వేళ రోడ్డు మీదనే పడుకుంటున్నారు. ఇలాంటి బాలలు ఒకోసారి దారి తప్పుతున్నాయి. గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు పడి నేరస్థులుగా మారుతున్నారు. నెమ్మదిగా ఇది శాంతిభద్రతల సమస్యగా మారుతుండటంతో ఇలాంటి అనాథ బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

బెజవాడలో 205 మంది గుర్తింపు: విజయవాడ నగరంలో రెండు విడతలుగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించారు. దీనిలో మొదటి సారి 151, రెండో సారి 54 మందిని గుర్తించారు. వీరిలో మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన బాలలు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు.

విజయవాడ బాలలు అధికం...: ఆపరేషన్ ముస్కాన్‌లో పోలీసులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు విస్మయం కలిగించే విషయాలు అవగతమయ్యాయి. మొదటి సారి నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్‌లో 151 మంది చిక్కారు. వీరిలో 66 మంది విజయవాడకు చెందిన బాల బాలికలే. వీరిని పోలీసులు గుర్తించి వారి వివరాలు తెలుసుకుంటే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడటంతో వీరు రోడ్ల మీదుకు చేరుతున్నట్లు గుర్తించారు. పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ బాలలతో మాట్లాడి వారి వివరాలును తెలుసుకున్నారు. తల్లిదండ్రులను పిలిపించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేశారు. పిల్లలను చదువుకునేందుకు పంపాలని రోడ్లమీదకు వదిలేస్తే అసాంఘికశక్తులుగా మారతాయని వారికి సూచించారు. మరలా ఇలాంటి పునరావృతం కాకుండా సున్నితంగా మందలించారు. తల్లిదండ్రులు గుర్తించని బాలబాలికలను అనాథశరణాలయాలకు తరలించి వారు చదువుకునే ఏర్పాట్లు చేశారు.

పట్టుబడిన మొత్తం బాలబాలికలు

తొలి విడత.. 151

బాలురు	బాలికలు
138	13

రాష్ట్రానికి చెందినవారు	ఇతర రాష్ట్రాల బాలబాలికలు
99	52

వీరిలో విజయవాడకు చెందిన వారు 66

పట్టుబడిన మొత్తం బాలబాలికలు

రెండో విడత.. 54

బాలురు	బాలికలు
53	01

రాష్ట్రానికి చెందినవారు	ఇతర రాష్ట్రాల బాలబాలికలు
42	12

నగరంలో వందలాదిగా: విజయవాడ నగరం ప్రధాన రవాణా కేంద్రం కావటంతో నిత్యం పదుల సంఖ్యలో బాలలు విజయవాడకు చేరుతున్నారు. ఇటు వంటి వారిని గుర్తించేందుకు రైల్వేస్టేషన్లు, బస్టేషన్లలో చైల్డ్‌లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీరు నగరానికి వచ్చిన బాలలను గుర్తించి వారి స్వస్థలాలకు పంపుతుంటారు. చాలా మంది వీరి కంట పడకుండా నగరంలోకి వెళ్లిపోతున్నారు.

ఒకటి నుంచి సబ్ జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల ఒకటి నుంచి మూడు రోజుల పాటు నగరంలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ (అండర్-15) బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తామని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి నామిశెట్టి వెంకట్ తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి సుమారు 400 మంది క్రీడాకారులు, క్రీడాధికారులు, శిక్షకులు పాల్గొంటారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, క్రీడాధికారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభగల క్రీడాకారులను రాష్ట్ర సబ్ జూనియర్స్ జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 30 నుంచి నాలుగు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో నిర్వహించే జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల జూడో ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన జరిగే ఛాంపియన్‌షిప్ ప్రారంభ సభకు రాష్ట్ర ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, శాప్ ఇన్‌ఛార్జి ఎండీ కోమల్ కిషోర్, విశ్రాంత డీజీపీ ఎంవీకృష్ణారావు అతిథులుగా హాజరవుతారన్నారు. అదే విధంగా వచ్చే నెల 3వ తేదీన జరిగే ముగింపు సభకు ఎంపీ డాక్టర్ గోకరాజు గంగరాజు, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావులు అతిథులుగా హాజరవుతారని ఆయన తెలిపారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సుల కౌన్సెలింగ్‌లో 750 సీట్ల భర్తీ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: వ్యవసాయ విద్య పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న రెండో విడత కౌన్సెలింగ్‌లో 750 సీట్లు భర్తీ అయ్యాయని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కోర్సుల సమన్వయకర్త డాక్టరు సునీల్‌కుమార్‌బాబు తెలిపారు. బుధవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాం ఫాం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆంధ్రా, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని విద్యార్థులు, స్థానికేతర విద్యార్థులు హాజరయ్యారు. ఇంకా 150 సీట్లు మాత్రమే మిగిలాయని సునీల్‌కుమార్‌బాబు వెల్లడించారు.

బాలింతలకు బసవతారకం కిట్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వాసుపత్రుల్లో జన్మనిచ్చే తల్లులకు సకల సౌకర్యాలు సమకూర్చేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటోంది. ఈ క్రమంలో బిడ్డలకు జన్మనిచ్చిన తల్లులకు కిట్‌ను అందజేయబోతున్నారు. బాలింతలకు 'బసవతారకం' పేరుతో అందజేసే ఈ కిట్‌లో పలు రకాల వస్తువులు ఉంటాయి. అందులో శానిటరీ నాప్‌కిన్స్ ఏవిధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారికి అనువుగా ఉంటాయో తెలుసుకునేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అదనపు సంచాలకులు నీరద బుధవారం సర్వజనాసుపత్రికి వచ్చారు. పలువురు నర్సులతో చర్చించారు. ఒక నమూనాను తయారు చేయించుకుని తీసుకుని వెళ్లారు. పుట్టిన బిడ్డల ఆరోగ్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'బేబి కిట్'ను అందజేస్తోంది. వైద్య సేవలు పొందిన అనంతరం తల్లీ బిడ్డలను వారి ఇళ్ల వద్ద వదిలేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో ప్రభుత్వం నుంచి సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం శిశువులకు అందజేసే కిట్ ద్వారా కనిపించిన ప్రయోజనాల్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం తాజాగా తల్లులకు కిట్‌ను అందజేయాలని నిర్ణయించారు. ఈ నూతన కార్యక్రమాన్ని వచ్చే నెలలో ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.



బృందగానం చేస్తున్న విద్యార్థులు

వీనులవిందుగా సంగీత కచేరీ

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే: లయనాద కళాస్రవంతి ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న సంగీత కార్యక్రమాలు శ్రోతలకు వీనులవిందు చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం జరిగిన కార్యక్రమాల్లో భాగంగా పారుపల్లి రామకృష్ణయ్య పంతులు సంగీత కళాశాల జూనియర్ విద్యార్థులు ఆలపించిన గీతాలు అలరించాయి. పాహిమాం, పాహిమాం, గోవిందహరి గోవింద, శంకరం, శంకరం వంటి కీర్తనలతో శ్రోతలను రంజింపజేశారు. కె.శశిధర్ తన వీణావాదనంతో అలరించారు. మల్లాది అభిజ్ఞవాణి,ఘంటసాల అనంతతేజస్వీలు,ప్రణీతలు తమగాత్రంతో ఆకట్టుకున్నారు.

ముగిసిన దక్షిణ భారత సెపక్‌తక్రా ఛాంపియన్‌షిప్


విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో నిర్వహించిన 5వ దక్షిణ భారత అంతర్ రాష్ట్ర సెపక్ తక్రా ఛాంపియన్‌షిప్ బుధవారం సాయంత్రం ముగిసింది. మూడో రోజైన బుధవారం రెగు పురుషుల విభాగం ఫైనల్‌లో తమిళనాడు 21-19, 19-21, 21-13 స్కోర్ తేడాతో ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించింది. మహిళల విభాగం ఫైనల్‌లో తెలంగాణ 21-14, 21-12 స్కోర్ తేడాతో గోవాపై గెలుపొందింది. పురుషుల డబుల్ ఈవెంట్‌లో తమిళనాడు 21-11, 21-11 స్కోర్ తేడాతో ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించగా.. మహిళల విభాగం ఫైనల్‌లో తెలంగాణ 21-15, 21-14 స్కోర్ తేడాతో గోవా జట్టుపై విజయం సాధించాయి. ముగింపు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, శాప్ ఇన్‌ఛార్జి ఎండీ కోమల్ కిషోర్, రాష్ట్ర ప్రభుత్వ క్రీడాధికారి, రాష్ట్ర యోగా సమన్వయకర్త పి.రవీంద్ర అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సెపక్ తక్రా సంఘం కార్యదర్శి జి.శ్రీనివాసులు, రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి ఏవీ రాఘవేంద్రరావు, జిల్లా సెపక్ తక్రా సంఘం అధ్యక్షుడు పువ్వాడ బాలమురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం.ఓబుల్‌రెడ్డి, కార్యదర్శి సింహాద్రి రమేష్, వీఎంసీ స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి శేఖర్, కార్పొరేటర్లు సీహెచ్ సుజాత, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రపంచ పోలీసు, ఫైర్ గేమ్స్‌లో ఎనిమిది పతకాలు కైవసం చేసుకున్న ఎం.తులసీ చైతన్యను అతిథులు సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు.



పురుషుల రన్నరప్ ట్రోఫీ అందుకుంటున్న రాష్ట్ర క్రీడాకారులతో అతిథులు



జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?



పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పుక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్క-బొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!

బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– డి. శ్రీలత, హైదరాబాద్

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


– మా.శ్రీ. రాజు, పాల్వంచ

చిలిపి ప్రశ్న


తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?


– ఆర్. శ్యామల, హైదరాబాద్

కవలలేరి?










దారేది?



సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2

రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద



జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

బాల కార్మిక చట్టాలపై అవగాహన

విజయవాడ సబ్‌కలెక్టరేట్: విజయవాడ నగరంలోని ఉప కలెక్టరు కార్యాలయ ఆవరణలో ఏపీ దుకాణాల సంస్థలు, బాల కార్మిక నిషేధ చట్టం, కనీస వేతనాల అమలు చట్టం, విద్యా హక్కు చట్టంపై ఎన్సీఎల్పీ ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రులు, బాల కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సీఎల్పీ పీడీ డి.ఆంజనేయరెడ్డి మొత్తం 55 కేసులపై విచారణ నిర్వహించి, వేతనాలు తక్కువగా ఇచ్చిన వారి నుంచి రూ.1.85 లక్షల పరిహారాన్ని వసూలు చేసి చెక్కుల రూపంలో బాలలకు అందజేశారు. కేసుల విచారణ సందర్భంగా 14 ఏళ్ల లోపు వయస్సు ఉన్న 25 మంది బాల కార్మికులను పాఠశాలల్లో చేర్పించేలా ఆంజనేయరెడ్డి చర్యలు తీసుకున్నారు. బాలల సంరక్షణ నిమిత్తం చైల్డ్‌లైన్ నిర్వాహకులతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ లైన్ సమన్వయకర్త రమేష్ తదితరులున్నారు.



ఓ బాల కార్మికుడికి చెక్కును అందజేస్తున్న ఎన్సీఎల్పీ పీడీ ఆంజనేయరెడ్డి

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఆర్లపాడు విద్యార్థులు

ఆర్లపాడు(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని ఆర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం నిడమానూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో ఆర్లపాడు ఉన్నత పాఠశాలకు చెందిన బాలబాలికలు యోగాసనాల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. 17 ఏళ్లలోపు విద్యార్థులకు జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో బి.ధన్‌రాజ్, ఎ.తేజ, బాలికలు విభాగంలో వి.రాజీ, టి.రాధిక జిల్లా జట్లుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామోపాధ్యాయిని ధారవతు లక్ష్మి తెలిపారు. త్వరలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సదరు విద్యార్థులు పాల్గొంటారని ఆమె తెలిపారు.



పోటీలకు ఎంపికైన ఆర్లపాడు విద్యార్థులు

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరే వేళలు



ప్రాంతం	సమయం	ఏ రోజుల్లో
హైదరాబాద్	9:35గం.	ప్రతి రోజు
హైదరాబాద్	13:20	బుధవారం మినహా
హైదరాబాద్	17:20	ప్రతి రోజు
హైదరాబాద్	17:35	ప్రతి రోజు
హైదరాబాద్	21:55	ప్రతి రోజు
విశాఖపట్నం	12:30	బుధవారం మినహా
విశాఖపట్నం	18:40	బుధవారం మాత్రమే
తిరుపతి	15:30	బుధవారం మినహా
చెన్నై	7:55	ప్రతిరోజు
చెన్నై	17:20	ప్రతి రోజు
బెంగళూరు	7:45	ప్రతి రోజు
బెంగళూరు	8:25	గురు, శుక్ర, శని, ఆది
బెంగళూరు	14:00	మంగళవారం మినహా
బెంగళూరు	20:00	ప్రతి రోజు
ఢిల్లీ	9:05	ప్రతి రోజు
ఢిల్లీ(హైదరాబాద్ మీదుగా)	17:20	ప్రతి రోజు
ఢిల్లీ	20:40	ప్రతి రోజు

- న్యూస్‌టుడే, విమానాశ్రయం (గన్నవరం)

దుర్గగుడి విశేషాలు



ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో వేకువ జామున 4 గంటల నుంచి 5 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు ఖడ్గమాల పూజ నిర్వహిస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.5,116 చెల్లించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

★ మల్లికార్జున మహామండపం ఒకటో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కళ్యాణం చేస్తారు. ఆరో అంతస్తులో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు లక్ష కుంకుమార్చన, అష్టోత్తరం, సహస్ర నామార్చన పూజలు నిర్వహిస్తారు.

★ దుర్గగుడి అంతరాలయంలో మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు జగన్మాత దుర్గమ్మకు 102 బంగారు పుష్పాలతో పూజ చేస్తారు. స్థలాభావం కారణంగా టిక్కెట్టు రుసుము రూ.2,116 చెలించిన 12 మంది భక్తులను మాత్రమే ఈ పూజకు అనుమతిస్తారు.

7న రైతు సాధికార సంస్థ ముట్టడి

ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ), న్యూస్‌టుడే : ఒకే దఫా రైతు రుణమాఫీ డిమాండ్‌తో సెప్టెంబరు 7న విజయవాడ సమీపంలోని గన్నవరం వద్ద ఉన్న రైతు సాధికార సంస్థ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్టు అఖిల భారత కిసాన్‌సభ (ఏఐకేఎస్) జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య తెలిపారు. దేశవ్యాప్తంగా రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబరు 1 నుంచి 7వ తేదీ వరకు రైతాంగ డిమాండ్ల వారోత్సవాన్ని నిర్వహించాలని ఇటీవల దిల్లీలో జరిగిన ఏఐకేఎస్ సమావేశంలో తీర్మానించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్‌పేట సీపీఐ భవన్‌లో రైతుసాధికార సంస్థ ముట్టడి గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ ప్రహసనంగా మారిందని, ఎన్నికల ముందు అన్ని రకాల రుణాలకు సంబంధించి రూ. 84వేల కోట్లును రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 30 రకాల షరతులు విధించి రుణమాఫీ లక్ష్యాన్ని రూ.24వేల కోట్లకు కుదించారని విమర్శించారు. ఈ కారణంగా రైతులు తాము చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. మార్చి నెలలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మూడో విడత రుణమాఫీ ద్వారా రూ.3, 600 కోట్లను కేటాయించిన ప్రభుత్వం వాటిని విడుదల చేసేందుకు 5నెలల సమయం తీసుకోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రుణమాఫీ అంతా రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. రైతుల సౌకర్యార్థం ప్రతి జిల్లాలోనూ సాధికార సెల్‌ను కలెక్టరేట్ ప్రాంగణంలోకాని వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ కార్యాలయంలోకాని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, కార్యదర్శి మల్నీడు యలమందరావు, జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు, రైతు సంఘం నాయకులు కాట్రగడ్డ జోషి, పరసా వెంకటేశ్వరరావు తదితరులున్నారు.



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న వెంకయ్య, ప్రసాద్, యలమందరావు తదితరులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన: శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పాడుతా తీయగా... (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్–2 (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా: రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్: మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్వని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజిస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబికార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: లాలిజో పాపాయి, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: లాలిజో పాపాయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందే హాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

అర్జున అవార్డు గ్రహీత జ్యోతిసురేఖకు ఘన స్వాగతం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విలువిద్య కాంపౌండ్ మహిళల విభాగం నుంచి దక్షిణ భారతావనిలోనే మొట్టమొదటి అర్జున అవార్డు అందుకున్న వెన్నం జ్యోతిసురేఖకు బుధవారం గన్నవరంలోని విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. నగర మేయర్ కోనేరు శ్రీధర్, నర్సాపురం ఎంపీ, బీసీసీఐ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ గోకరాజు గంగరాజు, వీఎంసీ ట్రాఫిక్, స్పోర్ట్స్ కమిటీ ఛైర్మన్ జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, వైకాపా నాయకుడు బొప్పన భావకుమార్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కార్యదర్శి అర్జా పాండురంగారావు, కోశాధికారి కె.దామోదరరావు, జిల్లా విలువిద్య సంఘం మాజీ అధ్యక్షుడు వెలగపూడి రామకృష్ణ, గురూజీ రాణి నరసింహమూర్తి, జ్యోతిసురేఖ కుటుంబ సభ్యులు శాస్త్రవేత్త రేణుశరత్, అక్కినేని రాంప్రసాద్, క్యాన్సర్ వైద్యుడు ధర్మేంద్ర వెన్నం, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న జ్యోతిసురేఖ ఈనెల 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దిల్లీలోని రాజ్ భవన్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అత్యుత్తమ క్రీడాకారులకు ఇచ్చే 'అర్జున' అవార్డును అందుకొని తొలిసారిగా బుధవారం నగరానికి విచ్చేయడంతో విశ్వవిద్యాలయం విద్యార్థులు వందల సంఖ్యలో పాల్గొని 'వెల్‌కమ్ జ్యోతిసురేఖ' అంటూ చేసిన నినాదాలతో ప్రాంగణం హోరెత్తింది. కేఎల్ విశ్వవిద్యాలయం నుంచి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ చౌదరి, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ హబీబుల్లాఖాన్, వ్యాయామ విద్యా విభాగం డీన్ డాక్టర్ కె.హరికిషోర్, వ్యాయామ విద్యా విభాగాధిపతి డాక్టర్ జాన్ హెచ్.కమలేష్, వ్యాయామ విద్యా విభాగం శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కేఎల్‌యూ విద్యార్థులు జ్యోతిసురేఖను ర్యాలీగా గన్నవరం విమానాశ్రయం నుంచి విశ్వవిద్యాలయానికి సాదరంగా తోడ్కొని వెళ్లారు. జ్యోతిసురేఖకు స్వాగతం పలికిన వారిలో ఎంత మంది విద్యార్థులు, నాయకులు ఉన్నప్పటికీ అధికారులెవ్వరు రాకపోవడం పలువురిలో చర్చనీయాంశమైంది.



జ్యోతిసురేఖకు ఘన స్వాగతం పలుకుతున్న విజయవాడ మేయర్ శ్రీధర్, ఎంపీ గోకరాజు గంగరాజు తదితరులు

శ్రమించి సాధన చేసింది

–ఎంపీ డాక్టర్ గోకరాజు గంగరాజు

జ్యోతిసురేఖ శ్రమించి సాధన చేసింది. ఓ వైపు ఇంజినీరింగ్ విద్యను అభ్యసిస్తూనే మరో వైపు విలువిద్యలో సాధన చేయడం చాలా కష్టతరమైంది. కానీ జ్యోతిసురేఖ కష్టాన్ని సైతం ఇష్టంగా చేసుకొని తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సాధన చేసి ఈ స్థాయికి చేరుకుంది. ఆంధ్రా క్రికెట్ సంఘం కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆమెకు ఆర్థిక సాయం అందించాం. సాధన చేసుకునేందుకు అవకాశం కల్పించాం. ఆమె పడిన కష్టానికి ఒక క్రీడాకారిణిగా ప్రతి ఫలం దక్కింది.

రాష్ట్రానికే గర్వకారణం – నగర మేయరు కోనేరు శ్రీధర్

నగరానికే కాదు.. రాష్ట్రానికే గర్వకారణం. ఇప్పటి వరకు మహిళల్లో నగరం నుంచి చదరంగ క్రీడాకారిణి కోనేరు హంపి అర్జున అవార్డీగా ఉన్నారు. నగరంలో మరో మహిళగా జ్యోతిసురేఖ అర్జున అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ఇటువంటి మహిళా క్రీడాకారిణులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

చాలా సంతోషంగా ఉంది : అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతిసురేఖ

అర్జున అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. గత పదేళ్లుగా విలువిద్యలో సాధన చేస్తూ పలు జాతీయ, అంతర్జాతీయ పతకాలు కైవసం చేసుకున్నాను. కేఎల్‌యూలో ఉచితంగా ఇంజినీరింగ్ విద్యనభ్యసించడంతో పాటు పోటీలకు వెళ్లే సమయాల్లో ప్రయాణ ఖర్చులు, విలువిద్య పరికరాలను సమకూర్చి ప్రోత్సహించారు. గత నాలుగేళ్లుగా విశ్వవిద్యాలయం నుంచి అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల విలువిద్య పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను. అంతే కాకుండా విశ్వవిద్యాలయం నుంచి భారత విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రపంచ విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాను. ఇవన్నీ యూనివర్సిటీ సహకారంతోనే సాధించగలిగాను. తరగతులను కోల్పోయినప్పుడు యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆచార్యులచే ప్రత్యేక తరగతులు నిర్వహించారు. దీంతో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్‌లో డిస్టెన్షన్‌తో పాసయ్యాను. ప్రస్తుతం ఇదే యూనివర్సిటీలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాను. రానున్న ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించే దిశగా సాధన కొనసాగిస్తాను.

తాత్కాలిక ఉద్యోగుల క్రమబద్ధీకరణపై దుర్గగుడి ఈవో, కమిషనర్‌కు నోటీసులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గ గుడి తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయంలో దుర్గగుడి ఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్‌లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇతర దేవాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించిన విధంగానే దుర్గగుడిలోనూ చేయాలన్న నిబంధనను స్థానిక అధికారులు పాటించలేదని దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో గత ఇరవై ఏళ్లుగా పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులు(ఎన్ఎంఆర్) హైకోర్టును ఆశ్రయించారు. నాన్ మస్టర్ రోల్ కింద అరకొర వేతనాలపై పనిచేస్తున్న తమను అధికారులు పట్టించుకోకుండా అవుట్ సోర్సింగ్ పేరుతో అధిక జీతాలకు ఇతరులను నియమించడం అన్యాయమంటూ కోర్టుకెక్కారు. న్యాయస్థానం నుంచి వచ్చిన నోటీసుకు దేవస్థానం అధికారుల నుంచి సమాధానం రాకపోవడంతో ఈ నెల 31న నేరుగా హాజరై సమాధానం చెప్పాలని దేవస్థానం ఈఓ, దేవాదాయ శాఖ కమిషనర్‌లకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై వివరణ ఇచ్చేందుకు ఉన్నతాధికారులు సమాయత్తం అవుతున్నారు.

ఆర్టీసీ సిటీబస్సులో పొగలు

నున్నలో ఆపేసిన డ్రైవర్ ★ ప్రయాణికులు సురక్షితం



భయంతో కిందకు దిగిపోయిన ప్రయాణికులు

నున్న(విజయవాడ గ్రామీణ), న్యూస్‌టుడే : నడుస్తున్న ఆర్టీసీ సిటీ బస్సు నుంచి పొగలు వస్తున్నాయని తెలియడంతో చోదకుడు అప్రమత్తమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 308 నెంబరు గల బస్సు విజయవాడ నుంచి విస్సన్నపేట వెళుతోంది. నున్న చెరువు సెంటరు వచ్చే సరికి పొగలు రావడంతో చోదకుడు బస్సు నిలిపేశారు. ప్రయాణికులు కిందకు దిగారు. గ్యాస్ పైపులైన్ నుంచి గ్యాస్ లీకై పొగలు వచ్చినట్టు సిబ్బంది గుర్తించారు. వెంటనే సమస్యను పరిష్కరించారు. ప్రయాణికులను మరో బస్సులో గమ్యానికి చేర్చారు. విజయవాడలో ఆసుపత్రి ఎదుట మంగళవారం ఆర్టీసీ బస్సు కాలిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నున్నలో ఆర్టీసీ బస్సులో పొగలు రావడంతో ప్రజలు ఆందోళన వ్యక్తంచేశారు.

నేడు నారా భువనేశ్వరి రాక

కొమరవోలులో విద్యుత్తు ఉపకేంద్రం ప్రారంభం

పామర్రు, న్యూస్‌టుడే : పామర్రు మండలంలోని కొమరవోలులో నిర్మించిన 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రాన్ని గురువారం సాయంత్రం దత్తత స్వీకర్త నారా భువనేశ్వరి ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కల్పన పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, నారా లోకేష్, ఎంపీ కొనకళ్ల నారాయణ రావు, జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, ఎమ్మెల్సీలు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, బుద్దా వెంకన్న తదితరులు పాల్గొంటారన్నారు. తెదేపా అభిమానులు, కార్యకర్తలు కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

పల్లెలకు ఆధునిక పశువైద్యసేవలు విస్తరించాలి

గన్నవరం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల వరకు ఆధునిక పశువైద్యసేవలు విస్తరించాలని తిరుపతి శ్రీవెంకటేశ్వరా పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణా విభాగం సంచాలకులు ప్రొఫెసర్ డాక్టర్ డి.శ్రీనివాసులు అన్నారు. గన్నవరంలోని ఎన్టీఆర్ పశువైద్య కళాశాల బోధనా పశు చికిత్సాలయ ఆవరణలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ఆధునిక విధానంలో పశు వ్యాధుల నిర్ధరణను రైతులకు అందుబాటులో తీసుకురావాలని సూచించారు. శాస్త్రీయ పరీక్షా విధానం, చికిత్స విధానంపైనా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పశువైద్యులకు ఐదు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. మూగజీవాల వ్యాధులను సకాలంలో నివారించాలని పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు పల్లెల్లో సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య విశ్వవిద్యాలయం గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ కావూరి సదాశివరావు, విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ ఎస్.జగదీశ్వరరావు, కోర్సు డైరెక్టర్ డాక్టర్ వి.వైకుంఠరావు, విభాగాధిపతులు డాక్టర్ డి.శ్రీనివాస్‌కుమార్, పీవీఎస్ కిశోర్, డాక్టర్ రఘునాథ్, కేవీఎస్ శ్రీకృష్ణ పాల్గొన్నారు. శిక్షణా తరగతులకు సంబంధించిన పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చిన 30 మంది పశువైద్యులకు శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

రేపటి నుంచి శిరస్త్రాణం తప్పనిసరి

★ మొదటిసారి రూ.100 జరిమానా

★ రెండోసారి డ్రైవింగు లైసెన్సు రద్దు

రహదారి భద్రత సమితి సమావేశంలో కలెక్టరు లక్ష్మీకాంతం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల్లో ప్రాణ రక్షణ నిమిత్తం జిల్లాలో సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణ (హెల్మెట్) ధారణ తప్పనిసరి చేస్తున్నట్టు కలెక్టరు బి.లక్ష్మీకాంతం తెలిపారు. హెల్మెట్ ధరించకుండా తిరిగితే పోలీసులు కేసులు నమోదు చేస్తారని పేర్కొన్నారు. శిరస్త్రాణం ధరించకుండా మొదటిసారి పట్టుబడితే రూ.100ల జరిమానా విధిస్తారని, అదే వ్యక్తి రెండోసారి పట్టుబడితే డ్రైవింగు లైసెన్సును రద్దు చేయనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. విజయవాడ నగరంలోని తమ విడిది కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రహదారి భద్రతా సమితి సమావేశంలో కలెక్టరు మాట్లాడుతూ అన్ని ప్రధాన కూడళ్లలో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. నగర జాయింటు పోలీసు కమిషనర్ జె.వి.రమణకుమార్ మాట్లాడుతూ హెల్మెట్ లేని కారణంగా రహదారి ప్రమాదాల్లో అధిక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. డీసీపీ కాంతి రాణా మాట్లాడుతూ నగరంలోని వివిధ కూడళ్లలో ద్విచక్ర వాహనాల ప్రమాదాల సంఖ్య ఎక్కువగా నమోదు అవుతున్నాయని, ఈక్రమంలో హెల్మెట్ ప్రాధాన్యాన్ని వాహనచోదకులు గుర్తించాలన్నారు. డీటీసీ మీరాప్రసాద్ మాట్లాడుతూ శిరస్త్రాణం వాడకంపై అవగాహన కల్పించేలా అన్ని ప్రధాన కూడళ్లలో మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. నాలుగు చక్రాల వాహన దారులు సీటు బెల్టును విధిగా ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో వీఎంసీ కమిషనరు జె.నివాస్, ఆర్ అండ్ బి ఎస్ఈ (క్వాలిటీ కంట్రోలు) జాన్ మోజెస్, విజయవాడ ఆర్డీఓ ఎస్.హరీష్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



కనకదుర్గ పైవంతెన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టరు లక్ష్మీకాంతం

దసరా నాటికి కృష్ణలంక సబ్‌వే పనులు పూర్తి : దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కనకదుర్గ పైవంతెన నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. నగరంలోని తమ విడిది కార్యాలయంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు, కనకదుర్గ పైవంతెన పనుల నిర్మాణం తదితరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ దసరా నాటికి కృష్ణలంక సబ్‌వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. దసరా నాటికి టోల్‌గేట్ వద్ద జరుగుతున్న అండర్ టన్నెల్ మార్గంతో పాటు, మెట్ల పనులు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా సొరంగం నుంచి సితార సెంటరు వరకూ, కబేళా రహదారి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గొల్లపూడి నుంచి షాబాదు రోడ్డు పనులను కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు సోమా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీలకు ఆదాయం తెచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. సెప్టెంబరు 30వ తేదీ కల్లా చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. బుధవారం ఉదయం మహాత్మాగాంధీరోడ్డులోని అమరావతి కన్వెన్షన్ హాలులో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్)పై ఆయన మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖ అధికారులతో కార్యశాల నిర్వహించారు.. కార్యశాలలో జేసీ గంధం చంద్రుడు, డీఆర్‌ఓ ఎం.వేణుగోపాలరెడ్డి, ఆర్డీవోలు చక్రపాణి, సాయిబాబు, హరీష్, రంగయ్య, జడ్పీ సీఈఓ శ్రీదేవి పాల్గొన్నారు.